ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబ్‌నగర్
మంగళవారం 22, ఆగస్టు 2017, పేజీలు 20

గడువు



- ఆలోగా విద్యార్థుల ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలి
- తద్వారా నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట
- జిల్లాలో 1,850 పాఠశాలల్లో 2,25,942 మంది విద్యార్థులు
- ఇప్పటి వరకు 85.97 శాతం పూర్తి

వార్త మధ్య పేజీల్లో..

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల ఆధార్‌ను చైల్డ్‌ఇన్ఫోకు అనుసంధానం చేసేందుకు ఈ నెల 31ని చివరి గడువు విధించారు. తద్వారా నిధుల దుర్వినియోగానికి అడ్డకట్ట వేసేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయమై ఇప్పటికే జిల్లాలోని ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి కలెక్టర్, డీఈఓ ఆదేశాలు జారీ చేశారు. గడువులోగా పూర్తవకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలోని 2,55,942 మంది విద్యార్థులకు గాను ఇప్పటి వరకు 2,26,066 మంది విద్యార్థుల ఆధార్‌ను అనుసంధానం చేశారు. నాలుగు మండలాల్లో ఈ ప్రక్రియ అనుకున్న స్థాయిలో జరగడం లేదు.

- మహబూబ్‌నగర్ విద్యావిభాగం



ఓ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు

డాక్ సేవకుల ర్యాలీ, మానవహారం

- 6వ రోజుకు చేరిన సమ్మె
- వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ఉద్యోగులు

వార్త 3 లో..



జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

సమ్మెలో.. సేవకులు

- సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరసన
- జిల్లాలోని 368 బ్రాంచీల్లో 606 మంది ఉద్యోగులు
- అరకొర వేతనంతో జీవనం
- టార్గెట్ల పేరుతో వేధింపులు

'నిబంధనల ప్రకారం మేం పని చేయాల్సింది మూడు గంటలే.. కానీ ఎనిమిది గంటల వరకు విధులు నిర్వహిస్తున్నాం. జీతం అరకొరగా రూ.6 వేల నుంచి రూ.10 వేలు ఇస్తుండగా, అందులో ఆటో, బస్సు చార్జీలు పోను సగమే మిగులుతున్నాయి. ఇంత చేసినా టార్గెట్లు చేరుకోలేదంటూ వేతనాల్లో కోత విధిస్తున్నారు' అంటున్నారు గ్రామీణ తపాలా ఉద్యోగులు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 16 నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. తమ డిమాండ్లను అంగీకరించే వరకు విరమించబోమని భీష్మిస్తున్నారు.

- నారాయణపేట టౌన్

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

20

- జేసీ శివకుమార్‌నాయుడు
- బిజ్జారం గ్రామంలో ఇసుక వాగు పరిశీలన



బిజ్జారం వాగులో ట్రాక్టర్ల యాజమానులతో మాట్లాడుతున్న జేసీ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు
వెంటనే చేపట్టాలి

- ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేయాలి
- హెచ్ ఎంలకు జూనియర్ లెక్చరర్స్‌గా పదోన్నతులు కల్పించాలి
- పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రఘురాంరెడ్డి



మహబూబ్‌నగర్ విద్యావిభాగం : ప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించిన బదిలీలు, పదోన్నతులు దసరా సెలవుల్లో చేపట్టాలి. ఎంతో కాలంగా ఉపాధ్యాయలోకం ఎదురు చూసిన ఉమ్మడి సర్వీస్ రూల్స్‌కు సంబంధిత రాష్ట్రపతి ఆమోదం పడింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం గజిట్ కూడా విడుదల చేసింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పదోన్నతులు, బదిలీలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించి పారదర్శకంగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రఘురాంరెడ్డి ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉన్నాయి?

ఉపాధ్యాయులకు సంబంధించి గత 18ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ ఉమ్మడి సర్వీస్‌రూల్స్‌కు రాష్ట్రపతి ఆమోదం లభించింది. ఇందుకు సంబంధించి కేంద్రం గజిట్ కూడా విడుదల చేసింది. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులందరికి బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి. అందుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ, లోకల్‌బాడి పాఠశాలల్లో పనిచేసే విధంగా బదిలీల, పదోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహించాలి.

ఉపాధ్యాయులకు న్యాయం జరగలేదా?

అర్హత గల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులకు నాలుగుశాతం జూనియర్ లెక్చరర్స్ పదోన్నతులు కల్పించాలి. గతంలో ఇంటర్ బోర్డు అధికారిగా వ్యవహరించిన ఐఏఎస్ అధికారి చక్రపాణి నిర్లక్ష్యంతో ఉపాధ్యాయులకు సుమారు 18ఏళ్ల పాటు తీవ్ర అన్యాయం జరిగింది. సర్వీస్‌రూల్స్ అమలు అయినందున ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్స్‌లుగా పదోన్నతుల ద్వారా ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలి.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందా?

పాఠశాలలపై పర్యవేక్షణ ఉంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంతో పాటు, ఉపాధ్యాయులు సక్రమంగా పని చేసే అవకాశం ఉంది. సర్వీస్‌రూల్స్ అమలు అయినందున రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఎంఈఓ డిప్యూటీ డీఈఓ పోస్టులను వెంటనే పదోన్నతులు చేపట్టి భర్తీ చేయాలి. ఇన్ ఛార్జిల పాలనలో పర్యవేక్షణ సరిగ్గా జరగడం లేదు.

స్మార్ట్ టెలీగ్రామ్



- వాట్సాప్‌ను తలదన్నే యాప్
- ప్రత్యేక ఫీచర్లతో ఆకట్టుకుంటోంది..
- ఇది పక్కా మన దేశానికి చెందినదే..
- కలెక్టర్ అడ్మిన్ గా జిల్లా పరిపాలన వ్యవహారాలన్నీ ఇందులోనే..

ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరు దాదాపు వాట్సాప్‌ను వినియోగిస్తున్నారు.. స్మార్ట్‌ఫోన్ టెక్నాలజీలో ప్రపంచానికి తిరుగు లేని రారాజుగా పేరొందిన ఆండ్రాయిడ్ యాప్ ఇది.. వీడియోలు, ఫొటోలు పంపాలన్నా.. చాటింగ్ చేసుకోవాలన్నా ప్రతి ఒక్కరు ఉపయోగించే మొబైల్ యాప్‌లలో దీనిదే పైచేయి.. వాట్సాప్ లేని మొబైల్ ఉండదంటే దానికి యువత ఎంత ఫిదా అయిపోయారో అర్థమవుతోంది.. కానీ ఈ యాప్‌ను తలదన్నేలా మరో ఇన్‌స్టంట్ మేనేజింగ్ యాప్ (టెలీగ్రామ్) వచ్చేసింది.. ఇది పాత యాపే అయినప్పటికీ ఇందులో అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి.. యువత దీన్ని వినియోగించుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు.. ఇదిలా ఉండగా టెలీగ్రామ్ పక్కా మన దేశానికి చెందిన యాప్ కావడం విశేషం.. రోజు రోజుకు విశేష ఆధరణ పొందుతున్న ఈ యాప్‌పై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

● మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం)



పేరు పాతదే.. టెక్నాలజీ కొత్తది..

టెలీగ్రామ్ పేరు వినేందుకు పాతదైనా ఈ యాప్‌లో ఉన్న టెక్నాలజీ మాత్రం చాలా కొత్తగా కనిపిస్తోంది. అనతికాలంలోనే స్మార్ట్ ఫోన్ మార్కెట్‌లోకి స్పీడ్‌తో స్మార్ట్‌ఫోన్ యూజర్లందరి చూపును తనవైపు తిప్పుకుంటోంది. వాట్సాప్ కంటే వేగంగా పనిచేయడం, ఫైల్స్‌ను ఎక్కువ మొత్తంలో తక్కువ సమయంలో ట్రాన్స్‌ఫర్ చేయడంతో ఈ యాప్‌కు ఎక్కువ మంది ఆకర్షితులవుతున్నారు. మొబైల్ డివైజ్‌లో సేవ్ చేసి ఉన్న కాంటాక్ట్ లిస్టులో ఎవరైనా టెలీగ్రామ్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే ఆ నోటిఫికేషన్ ను చూయించడం దీని ప్రత్యేకత. సాధారణంగా వాట్సాప్‌లో అయితే కాంటాక్ట్‌లోకి వెళ్లి డిటేల్స్ చూస్తే యాప్ ఎవరు వినియోగిస్తున్నారో లేదో మనకు డిస్‌ప్లే చేస్తుంది. టెలీగ్రామ్‌లో కాంటాక్టు లిస్టులోనే ఫలానా వ్యక్తి ఆన్ లైన్ లో ఉన్నాడో లేదో చూయిస్తుంది. వాట్సాప్‌లో కాంటాక్టు ఓపెన్ చేస్తేనే చూయిస్తుంది.

డెస్క్‌టాప్ వ్యూతో టెలీగ్రామ్..

వాట్సాప్ మాదిరిగానే కంప్యూటర్‌లో డెస్క్‌టాప్ వ్యూతో టెలీగ్రామ్‌ను వినియోగించుకోవచ్చు. వాట్సాప్‌లో కంటే అధనంగా ఫీచర్లు ఉండడంతో స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు సులవుగా కంప్యూటర్ డెస్క్‌టాప్ పద్ధతిన టెలిగ్రామ్‌ను కనెక్ట్ చేసుకొని వినియోగిస్తున్నారు. కంప్యూటర్‌లో ఉన్న డేటాను నేరుగా టెలీగ్రామ్ సహాయంతో అవతలి వ్యక్తికి పంపించే అవకాశం కూడా ఉంది.

పక్కా స్వదేశీ యాప్..

ఈ టెలీగ్రామ్ యాప్ పక్కా స్వదేశానికి చెందినది. వాట్సాప్ చైనాకు చెందినది కావడం, మనం వినియోగించే ఈ యాప్ ద్వారా వచ్చే ప్రతి పైసా ఆ దేశానికే చెందుతుంది. ఇటీవల సోషల్ మీడియాలో ఈ ప్రచారం ఎక్కువ కావడంతో చాలా మంది టెలీగ్రామ్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని వినియోగిస్తున్నారు.

దీంట్లోనే జిల్లా పాలనా వ్యవహారాలు

టెలీగ్రామ్ స్మార్ట్‌ఫోన్ యాప్ ద్వారానే పాలమూరు జిల్లా యంత్రాంగం పరిపాలన వ్యవహారాలు నడుస్తున్నాయి. కలెక్టర్ రొనాల్డ్‌రోస్ అడ్మిన్ గా జిల్లా అధికారులు, ఆయా శాఖల ఉద్యోగులను సభ్యులుగా చేర్చుకున్నారు. వివిధ శాఖల పనితీరు, ఇతర పరిపాలన వ్యవహారాలను టెలీగ్రామ్ యాప్ ద్వారా కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారు. సమావేశాలు, కార్యక్రమాలకు సంబంధించిన మెసేజ్‌లు కూడా ఈ యాప్ ద్వారానే కొనసాగుతున్నాయి. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు ఈ టెలీగ్రామ్ యాప్‌ను వినియోగిస్తున్నారు.

రెండు ఫీచర్లపై మధ్య తేడాలివే..

వాట్సాప్..	టెలిగ్రామ్..
● సాధారణంగా వాట్సాప్‌లోని ఒక గ్రూప్‌లో 256 మందిని సభ్యులుగా చేర్చవచ్చు. ఇంతకు మించి సభ్యులను చేర్చడం కుదరదు.	● ప్రస్తుతం ఏ సోషల్ మీడియాలో లేని టెక్నాలజీతో టెలీగ్రామ్ విశేష ప్రచారం పొందుతోంది. ఒక గ్రూప్‌లో ఏకంగా 5వేల మందిని సభ్యులుగా చేర్చవచ్చు. దీంతో స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు టెలీగ్రామ్‌ను ఇన్‌స్టాల్ చేసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు.
● వాట్సాప్‌లో ఇతరులకు కేవలం 50 ఎంబీ డాటాను మాత్రమే ట్రాన్స్‌ఫర్ చేయడానికి అవకాశం ఉంటుంది.	● అధికమొత్తంలో అనగా ఏకంగా 1జీబీ డేటా వరకు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. ఇంత మొత్తంలో డాటాను ఏ ఇతర సోషల్ మీడియా యాప్‌లో ట్రాన్స్‌ఫర్ చేయడానికి వీల్లేదు.
● ఒకేసారి ఎక్కువ మెసేజ్‌లు పంపించే బ్రాడ్‌కాస్ట్ లిస్టులో కేవలం 250 మంది సభ్యులకు మాత్రమే ఎంపిక చేసుకునే అవకాశం ఉంది.	● టెలీగ్రామ్ యాప్‌లో బ్రాడ్‌కాస్ట్ లిస్టులో ఎంతమంది సభ్యులనైనా చేర్చుకోవచ్చు. అపరిమితంగా సభ్యులను చేర్చుకునే అవకాశం ఈ యాప్‌లో ఉంటుంది.
● వాట్సాప్‌లో కేవలం ఎండ్ టూ ఎన్ క్రిప్షన్ సహాయంతోనే మెసేజ్‌లను భద్రపరుస్తుంది. ఒకవేళ ఎండ్ టూ ఎన్ క్రిప్షన్ చేయని పక్షంలో మెసేజ్‌లను భద్రపరచడం వీలు లేకుండా ఉంటుంది.	● ఇందులో ఎండ్ టూ ఎన్ క్రిప్షన్ లేకుండానే సీక్రెట్ చాట్‌తో మెసేజ్‌లను భద్రపరుస్తుంది. సీక్రెట్ చాట్ ఆప్షన్ తో మెసేజ్‌లను దుర్వినియోగం కాకుండా చూస్తుంది.
● వాట్సాప్‌లో ఇమేజీలు సాధారణ స్థాయిలో ఉంటాయి. పిక్చర్ రూపంలో ఉన్న ఇమేజీలను వినియోగించడం సాధారణం.	● ఇప్పటివరకు చూసిన ఇమేజీల్లో టెలీగ్రామ్ ఇమేజీలు స్మార్ట్‌ఫోన్ యూజర్లను విశేషంగా ఆకట్టుకుంటుంది. వ్యక్తి భావోద్వేగాలకు తగ్గట్లుగా ఇమేజీలు ఉండడం విశేషం.

వర్క్ టూ ఆర్డర్‌తో మహిళల ఇబ్బందులెన్నో?

● టీఎన్‌జీవోస్ నాయకురాలు కీర్తన



లీడర్ వాయిస్

పాలమూరు: తెలంగాణ రాష్ట్రంలోని పది జిల్లాలను ప్రభుత్వం 31జిల్లాలుగా చేసింది. ఉద్యోగులు, మహిళా ఉద్యోగుల మొర ఆలకించకుండానే వర్క్ టూ ఆర్డర్ పేరుతో ఉన్న ఫళంగా ఉద్యోగంలో చేరి ప్రభుత్వ బాధ్యత నెరవేరుస్తున్నాం. కానీ ఉద్యోగులందరినీ సమానంగా చూడటంలేదు. జిల్లా కేంద్రంలో ఉండి పని చేసుకునేవారికి 20శాతం హెచ్ ఆర్‌ఏ వచ్చేది... ఏ జిల్లాకు వెళ్లి పని చేసినా అదే పద్ధతిలో హెచ్ ఆర్‌ఏ ఇవ్వకపోవడంతో ఉద్యోగులం నష్టపోతున్నాం. కొత్తజిల్లాలకు వెళ్లి అక్కడ పనిచేస్తున్నాం. అక్కడ నేటికి కనీస మౌలిక వసతులు లేవు. మా బాధలు ఎవరికి చెప్పుకోవాలి. ఉన్న కార్యాలయాల్లో తగినంత సిబ్బంది లేరు. ఉన్నవారే నరకయాతన అనుభవిస్తున్నారు. పైఅధికారులను నియమించినట్లే కిందిస్థాయి ఉద్యోగులను అదే విధంగా భర్తీచేయాలి. పైఅధికారులకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు, స్టాఫ్‌రూం, మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. కిందిస్థాయి ఉద్యోగులు, మహిళల పరిస్థితి ఏమని చెప్పాలి... ఎవరికి చెప్పాలో అర్థం కావటంలేదు. ఇప్పటికైన ఏ ఉద్యోగులను ఎక్కడ శాశ్వతంగా ఉంచుతారో స్పష్టతలేదు. దాంతో కుటుంబం, పిల్లలు ఎక్కడ ఉండాలో తెలియక సతమతమవుతున్నాం. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం ప్రీమియం తీసుకుని ఓపీ వైద్య సేవలను అందించాలి. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలి. ఇప్పటికైన కనీస సవతులు కల్పించాలి.

నిత్యపూజలందుకుంటున్న వేణుగోపాలుడు



పోతులమడుగులో వెలసిన వేణుగోపాలస్వామి దేవాలయం

పోతులమడుగు (భూత్పూర్): మండలంలోని పోతులమడుగు గ్రామంలో వెలసిన వేణుగోపాలస్వామి ఆలయ చరిత్ర చాలా గొప్పదని, దాదాపు ఐదు వందల యేళ్లనాటి చరిత్ర గల ఆలయమని పూజారి రామాచారి చెబుతున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి శ్రీకృష్ణుడుగా నిత్య పూజలందుకుంటున్నారు. శిథిలావస్థలో ఉన్న దేవాలయాన్ని గత ఎనిమిదేళ్ల క్రితం గ్రామస్థులు అందరు కలిసికట్టుగా దేవాలయాన్ని పునఃనిర్మించారు. కాకతీయుల కాలంనాటి విజయనగర రాజులు పూజలు చేసినట్టు చెబుతున్నారు. ఈ దేవాలయంలో వెలసిన వేణుగోపాలస్వామి రెండు చేతులతో పిల్లన గ్రోవిని పట్టుకొని అర్ధస్వస్తిక ఆసనంలో నిలబడి ఉంటారు. ప్రతియేటా కృష్ణాష్టమి వేడుకలు ఇక్కడ అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. సంక్రాంతి, శ్రీరామనవమి, దసరా వేడుకలు సైతం ఈ దేవాలయ ఆవరణలో గ్రామస్థులు భక్తి శ్రద్దలతో జరుపుతారు.

దేవాలయ పునఃనిర్మాణంలో భాగంగా ఓ భక్తుడు దేవాలయ ఆవరణలో కల్పవృక్షాన్ని నాటారు. అప్పటి నుంచి ఇక్కడ భక్తులు ఇక్కడ పండుగలు, శుభకార్యాల సమయంలో నిష్టతో పూజలు చేసి ఈ కల్పవృక్షం క్రింద కొద్దిసేపు సేదతీ ర్చుకుంటారు. జిల్లా ఎక్కడ లేని విధంగా ఈ దేవాలయం ఆవరణలో కల్ప వృక్షం ఉండడం విశేషం.

● **ఆలయానికి పూర్వ వైభవం**

కాకతీయుల కాలం నాటి ఈ దేవాలయం శిథిలావస్థలో చేరుకోవడంతో గ్రామస్థులు అందరు ఒక కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. చైర్మెన్ గా మనేమోని పుల్లయ్య, ధర్మకర్తలుగా పోలీస్ వెంకట్‌రెడ్డి, జంబులింగం, కౌసల్య తదితరులు దేవాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శిథిలావస్థలో ఉన్న దేవాలయాన్ని పునఃనిర్మాణంతో కొత్త హంగులతో ఏర్పాటు చేసి శ్రీ కృష్ణునికి నిత్యపూజలు చేస్తూ ఆరాదిస్తున్నారు. నిష్టతో పూజలు చేస్తే చాలు కోరిన కోరికలు తప్పని సరిగా నెరవేరుతాయని ఇక్కడి భక్తుల నమ్మకం.



రామాచారి
దేవాలయ పూజారి



స్థల సేకరణ మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

కలెక్టరేట్ నూతన భవనానికి

స్థల సేకరణ చేపట్టండి

- పీయూ సైట్ మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్
- అధికారులతో సమావేశం

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: కలెక్టరేట్ నూతన భవన నిర్మాణానికి యుద్ధప్రాతిపదికన స్థల సేకరణ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆదేశించారు. సోమవారం ఆయన తన చాంబర్‌లో పాలమూరు యూనివర్సిటీ వీసీ, ఆర్డీఓ లక్ష్మినారాయణ తదితర అధికారులతో సమావేశమయ్యారు. యూనివర్సిటీ సైట్ మ్యాప్‌ను పరిశీలించారు. స్థల సేకరణ పూర్తయితే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని, తక్షణమే పనులు ప్రారంభం అవుతాయని చెప్పారు.

సమ్మెలో సేవకులు

- సమస్యల పరిష్కారం కోసం గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరసన
- జిల్లాలోని 368 బ్రాంచీల్లో 606 మంది ఉద్యోగులు
- అరకొర వేతనంతో జీవనం
- ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కరువు
- టార్గెట్‌ల పేరుతో అధికారుల వేధింపులు



జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహానికి వినతిని అందిస్తున్న తపాళా ఉద్యోగులు

నారాయణపేట టౌన్: జిల్లా గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలోని 1,260 గ్రామాల్లో 368 బ్రాంచీలు ఉన్నాయి. వాటిలో ఈడీఎంసీలు, జీడీఎస్ఎంఓ, మేల్స్ క్యారీయర్లు 606 మంది ఉన్నారు. శాఖలో అఖిల భారత గ్రామీణ తపాళా సేవకులుగా పని చేస్తున్న తమకు శ్రమకు తగ్గ వేతనం లభించడం లేదని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు అమలు చేయడం లేదని ఉద్యోగులు వాపోతున్నారు. చాలీ చాలని జీతాలతో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. ఈ శాఖలో బ్రాంచి పోస్ట్‌మాస్టర్, డిస్పాచ్ ఏజెంట్స్ ఇంటింటికి తిరిగి ఉత్తరాలను అందిస్తారు. మేల్ క్యారియర్స్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ఉత్తరాలను సేకరించి కార్యాలయాలకు చేరవేస్తారు. గ్రామీణ తపాలా సేవకులు కేవలం ఉత్తరాలు అందించడమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం డబ్బులను, ఆసరా పింఛన్లు కూడా అందిస్తారు. వీటితో పాటు సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఇంటింటికి తిరిగి ఖాతాలు తెరిపించడం తదితర సేవలు అందిస్తారు. వీరికి నెలకు నామమాత్రంగా రూ.6 వేల నుంచి రూ.10 వేల వరకు అందిస్తున్నారు. దీంతో తమ కుటుంబాలు పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని సేవకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుకు 3 గంటల వరకు మాత్రమే పని చేయాలని నిబంధనలు ఉన్నా, 8 నుంచి పది గంటల వరకు పని చేస్తున్నామని చెబుతున్నారు. అయినా తమ సేవలను గుర్తించకుండా అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతూ సేవలు అందిస్తున్న తమకు వచ్చే జీతంలో సగం బస్సు, ఆటో చార్జీలకే చెల్లించాల్సి వస్తుందని, టార్గెట్ పూర్తి కాలేదని మళ్లీ వేతనాల్లోంచే కోత విధించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.

కమిటీ వేసినా..

తపాలా సేవకుల సమస్యలపై ప్రధాని మోది కమలేష్ చంద్ర కమిటీని వేయగా వారు సర్వేచేసి, తక్కువ వేతనాలతో ఎక్కువ పని చేస్తున్నారని 424 పేజీల నివేదికను సమర్పించారన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం ఇంత వరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోలేదని చెప్పారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెను చేపట్టామని తెలిపారు.

డిమాండ్లు ఇవే..

- ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ పే కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలి.
- 8 గంటల పనితో సివిల్ సర్వేంట్ హోదాను, కాట్ బిల్లింగ్, చెన్నై బెంచ్ తీర్పులకు అనుగుణంగా జీడీఎస్‌లకు పింఛన్ సౌకర్యం కల్పించాలి.
- టార్గెట్ల పేరుతో జీడీఎస్‌లను బలవంతం చేయడం, వేధించడం మానుకోవాలి. ఉద్యోగ భద్రతతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలి.

నిరసన ఇలా..

నారాయణపేటలో మొదటి రోజు తపాళా కార్యాలయాల ముందు ధర్నా చేపట్టారు. ఆ తర్వాత ర్యాలీలు నిర్వహించారు. కొన్ని మండలాల్లో బైకు ర్యాలీలు చేపట్టారు. మానవహారాలు నిర్వహించారు. సోమవారం జిల్లా కేంద్రంలో మహా ర్యాలీని నిర్వహించి, గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు.



సమ్మె విరమించే ప్రసక్తే లేదు

మా సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుంది. తపాళా ఉద్యోగులు 3 గంటలే సేవలు అందించాలని నిబంధనలు ఉన్నా, 8 గంటలు చేస్తున్నాం. ఐనా మా సేవలను గుర్తించడం లేదు. మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

– ఉమాకాంత్, ఏఐజీడీఎస్‌యూ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి



వేధింపులు ఆపాలి

టార్గెట్ల పేరుతో అధికారులు వేధింపులను ఆపేయాలి. కనీస వేతనాలను అమలు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అందించేందుకు మా సేవలను వినియోగించుకోవాలి.

– పక్రుద్దిన్, జీడీఎస్ఎంసీ, అప్పిరెడ్డిపల్లి, ఏఐజీడీఎస్‌యూ సభ్యుడు



మాకు న్యాయం చేయండి

మా సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలి. జీతాలు సరిపడక పస్తులు ఉంటున్నాం. అనారోగ్యానికి గురైతే ఆస్పత్రికి వెళ్లాలంటే ఈఎస్ఐ కార్డు కూడా లేదు. పీఎఫ్ సౌకర్యం కల్పించాలి.

– నందన కుమారీ, బీపీఎం, ఏఐజీడీఎస్‌యూ సభ్యురాలు, జలాల్‌పూర్



మానవహారం నిర్వహిస్తున్న తపాలా ఉద్యోగులు

డాక్ సేవకుల ర్యాలీ..

మానవహారం

మహబూబ్‌నగర్ టౌన్: గ్రామీణ డాక్ సేవకుల సమ్మె సోమవారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సదర్భంగా జిల్లా కేంద్రంలోని స్థానిక తపాల హెడ్ ఆఫీసు నుంచి 500 మంది ర్యాలీ నిర్వహించారు. క్లాక్‌టవర్, బోయపల్లి గేట్ చౌరస్తాల మీదుగా ర్యాలీ తెలంగాణ చౌరస్తాకు చేరుకుంది. డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉద్యోగులు మానవహారం నిర్వహించారు. తమను పర్మినెంట్ చేయాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామీణ డాక్ సేవక్ రాష్ట్ర కార్యదర్శి కిషన్ , జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, వెంకటేష్, పాషా, అంజన్న, ఖాన్ , ఉమాకాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

వ్యవసాయ భూమిని పరిశీలించిన కలెక్టర్

- 130 ఎకరాలను రాంచంద్రమిషన్‌కు స్వచ్ఛందంగా ఇచ్చిన వ్యక్తి
- సమస్యలపై గ్రామస్థుల వినతులు

అడ్డాకుల: మండల పరిధిలోని రాచాల గ్రామానికి చెందిన రామకృష్ణ వ్యవసాయ భూమిని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సోమవారం పరిశీలించారు. గ్రామ శివారులోని అతని 130 ఎకరాల భూమిని రాంచంద్రమిషన్ కు స్వచ్ఛందంగా ఇవ్వడానికి ముందుకు రావడంతో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతులను ఇచ్చారు. గ్రామం నుంచి ఇస్రంపల్లి, పట్టపల్లి గ్రామాలకు బీటీ రోడ్డును మంజూరు చేయాలని కోరగా పరిశీలిస్తామని కలెక్టర్ చెప్పారు.

హన్వాడ మండల కార్యదర్శుల నెంబర్లు

గుడ్డి మల్కాపూర్	9581598168
వేపూర్	9505015454
కొత్తపేట్	9441030527
సల్లోనిపల్లి	7842949108
మునిమోక్షం	9505528829
బుద్దారం	9582394810
టంకర	9581598168
పొనగట్టుపల్లి	8106750019

హన్వాడ మండల అధికారుల నంబర్లు

తహసీల్దార్	9000101448
ఎంపీడీఓ	8008901009
ఎస్సై	9490619630
విద్యుత్ శాఖ ఏఈ	9440813462
వ్యవసాయ శాఖ ఏఓ	7288894301
ఏఈ పీఆర్	9440296836
ఎంఈఓ	9441251313
ఆయుర్వేదిక్ డాక్టర్	9440770070
ఏపీఎం	8790990669
ఏపీఓ	7095504061
ఇరిగేషన్ ఏఈ	9494268002
వాటర్‌గ్రిడ్ ఏఈ	7995660183
ఆర్ఎంబీ ఏఈ	9440819271
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660181

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్ ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

'విశ్వబ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి'

హన్వాడ : విశ్వబ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లశేఖర్ పిలుపునిచ్చారు. హన్వాడలో సోమవారం ఆ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి కోసం అందరం కలిసి పని చేద్దామన్నారు. హన్వాడలో కమ్యూనిటీ భవనం నిర్మించేదుకు అధికారులలోని నాయకులను కలిసి విన్నవిద్దామని వివరించారు. సబ్సిడీ రుణాలను కూడా పేదలకందే విధంగా చర్యలు తీసుకుందామన్నారు. గ్రామాల్లో వచ్చే ఎన్నికల్లో కీలకంగా మారేలా పని చేయాలన్నారు. ప్రతి అమావాస్యకు సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమంలో రామచారి, పాండు, భిక్షపతి, ఆనందచారి, రామకృష్ణ, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

గండీడ్ : శ్రావణమాసం చివరి సోమవారం సందర్భంగా మండలంలోని శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహ్మదాబాద్, వెన్నచేడ్, గండీడ్, వెంకటిరెడ్డిపల్లి, కొలింపల్లి తదితర గ్రామాల్లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అనంతరం అన్నదానం చేపట్టారు.

విశ్వబ్రాహ్మణ సంఘం మండల కమిటీ ఎన్నిక

గండీడ్ : విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడిగా చంద్రశేఖర్ చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఆ సంఘం జిల్లా కన్వీనర్ వి.శేఖరాచారి ఆధ్వర్యంలో స్థానికంగా మండల కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కె.ఎస్.వెంకటాచారి, వి.మల్లేష్‌చారి, గౌరవాధ్యక్షులుగా వి.హన్మంతుచారి, వి.మోనాచారి, ప్రధాన కార్యదర్శిగా వి.వెంకటాచారి, కోశాధికారిగా వి.పాండుచారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యాదగిరి, జనార్దన్ చారి, మారుతి, బ్రహ్మయ్య ఉన్నారు.

కపిలవాయి లింగమూర్తికి దేవులపల్లి పురస్కారం



మహబూబ్‌నగర్ విద్యావిభాగం : ప్రసిద్ధ సాహితి పరిశోధకులు కపిలవాయి లింగమూర్తికి రాష్ట్ర ప్రభుత్వం దేవులపల్లి రామానుజరావు శత జయంతి పురస్కారం ప్రకటించినట్లు పాలమూరు సాహితి అధ్యక్షుడు డా.బీంపల్లి శ్రీకాంత్, ప్రముఖకవి జలజం సత్యనారాయణ, కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డిలు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కపిలవాయికి ఈ పురస్కారం ప్రకటించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. 24న హైదారాబాద్‌లో తెలంగాణ సాహిత్య పరిషత్ ఈ పురస్కారాన్ని అందజేయనున్నట్లు వారు తెలిపారు.

'కార్యదర్శులు, వీఆర్‌ఓలు బాధ్యత తీసుకోవాలి'

కలెక్టరేట్, మహబూబ్‌నగర్ : అక్కడక్కడ చెరువులు, కుంటల్లోకి కొత్తనీరు వచ్చినట్లైతే 2017-18 సంవత్సరానికి చేప పిల్లల పెంపకానికి పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు బాధ్యత తీసుకోవాలని జేసీ కె.శివకుమార్‌నాయుడు సూచించారు. సోమవారం ఆయన తన చాంబర్‌లో మత్స్యశాఖ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, తదితర సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ కొమరయ్య, ఇరిగేషన్ అధికారులు బి.మనోహర్, నారాయణపేట ఈఈ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి సహకరించండి

గండీడ్ : దేవాలయాల నిర్మాణాలకు తమ వంతు బాధ్యతగా సహకరించాలని మహ్మదాబాద్ ఆలయ కమిటీ చైర్మన్ సి. అనంతయ్యగుప్త, కార్యదర్శులు బాలయ్య, రాములు, బాల్‌చందర్‌లు అన్నారు. సోమవారం గ్రామంలోని శివాలయానికి పదవీ విరమణ పొందిన హెచ్ ఎం సరళాదేవి, మెదక్ డీఈఓ రేణుకలు వారి కుటుంబం తరపున రూ. 2.20 లక్షలు విరాళం అందించారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎం.నర్సింహులు, శ్రీను, రాంచంద్రయ్య, పెంటయ్య, అశోక్‌కుమార్, బాలయ్య, ఎం.శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.



విరాళం ఇచ్చిన దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై సత్యనారాయణ

పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

● శాంతి సమావేశంలో ఎస్సై సత్యనారాయణ

గండీడ్ : పండుగలను కులమతాలకతీతంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్సై సత్యనారాయణ అన్నారు. మండలంలోని మహ్మదాబాద్‌లో సోమవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పండుగలను సోదరభావంతో కలిసిమెలిసి నిర్వహించుకోవాలన్నారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. త్వరలో నిర్వహించుకోనున్న వినాయక చవితి, బక్రీద్ పండుగలను భక్తి భావంతో నిర్వహించుకోవాలన్నారు. గ్రామాల్లో వినాయక విగ్రహాల ఏర్పాటుకు మండపాల నిర్వాహకులు అనుమతి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పలు రాజకీయ పార్టీల నాయకులు, వినాయక మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

18 మందికి కారుణ్య నియామకాలు

కలెక్టరేట్, మహబూబ్‌నగర్ : ఉమ్మడి జిల్లాల వారిగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పలు స్థాయిల్లో పని చేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కలెక్టర్ ఉద్యోగ నియామకాలు చేపట్టారు. ఈ మేరకు వివిధ శాఖల్లో ఏర్పడిన కారుణ్య నియామకాల భర్తీకి సోమవారం కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఉత్తర్వులు జారీ చేసి సంబంధిత జిల్లాల కలెక్టర్లకు వాటిని మెసేజ్ ద్వారా పంపించారు.

● మహబూబ్‌నగర్ జిల్లాకు 9 మందిని కారుణ్య నియామకాల్లో జూనియర్ అసిస్టెంట్లుగా ఉత్తర్వులు జారీ చేయగా, నాగర్‌కర్నూల్ జిల్లాకు ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లను, ఇద్దరు సబ్ ఆర్డినేటర్లుగా నియమించారు. గద్వాల జిల్లాకు ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, రంగారెడ్డి జిల్లాకు ఒక జూనియర్ అసిస్టెంట్‌ను, వనపర్తి జిల్లాకు ఒక సబ్ ఆర్డినేటర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

● మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి హర్షవర్ధన్‌రెడ్డి, అమరబీన్ సయ్యద్, మీరాజ్ యాసినుల్లాబేగ్, బిస్మజన ప్రతీక్(రెవెన్యూ), మహేష్‌కుమార్, కె.శ్రీకాంత్ (మెడికల్), కె.హరీష్‌కుమార్‌గౌడ్ (రెసిడెన్షియల్ స్కూల్), శ్వేత (వెల్ఫేర్ ఆఫీస్), బి.భరత్ (హార్టికల్చర్ అండ్ సెరికల్చర్)లను జూనియర్ అసిస్టెంట్లుగా నియమించారు.

'విద్యార్థులకు ఎంఆర్ టీకాలను వేయించాలి'

టంకర (హన్వాడ) : తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల వయసు గల పిల్లలందరికి విధిగా ఎంఆర్ టీకాలను వేయించాలని డాక్టర్ శ్రీవాణి సూచించారు. మండలంలోని టంకర ప్రభుత్వ పాఠశాలతో పాటు అంగన్ వాడీ కేంద్రాల్లో సోమవారం పిల్లలకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చేనెల 7వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, పిల్లల తల్లిదండ్రులు కూడా అవగాహన చేసుకొని టీకాలు వేయించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తుగా వ్యాధులు సోకకుండా ఈ టీకాలు ఉచితంగా వేస్తుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లో వైద్య సిబ్బంది తిరిగి టీకాలు వేస్తారన్నారు. ఎవరూ అపోహలు పెట్టుకోవద్దని, ఎలాంటి ఇబ్బందులు రావని ఆమె అన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటేశ్వరచారి, హెచ్ ఎం విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థికి టీకా వేస్తున్న డాక్టర్ శ్రీవాణి

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

గండీడ్ : మండలంలోని వివిధ పాఠశాలల్లో సోమవారం పీఆర్టీయూ సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రఘురాంరెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్‌లు మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేసేది పీఆర్టీయూ సంఘం ఒక్కటేనన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఉపాధ్యాయ సమస్యలను తమ సమస్యలుగా భావించి ఎల్లప్పుడు వాటి పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. అలాంటి సంఘం అభివృద్ధి కోసం ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక కృషి చేయాలని కోరారు. 2004లో ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానం రద్దుపై అప్పట్లోనే ఖండించింది ఒక్క పీఆర్టీయూ మాత్రమేనన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ పోరాటంలో పీఆర్టీయూ ముందుందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1వ తేదిన చేపటనున్న సామూహిక సెలవుకు పూర్తి మద్దతు ప్రకటించామన్నారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, నర్సప్ప, జైపాల్‌రెడ్డి, వి.రాములుగౌడ్, జిల్లా బాధ్యులు సుధాకర్‌రెడ్డి, సంజీవరెడ్డిలతో పాటు పలువురు ఉపాధ్యాయులున్నారు.



వెన్నచేడ్ మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయులతో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు చేయిస్తున్న ఆ సంఘ నాయకులు

సినిమా గ్రేడ్
వెంకటరమణ: లై
దేవి : జయ జానకి నాయక
రాఘవేంద్ర : నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస : ఫిదా

శాంతిభద్రతలను పరిరక్షించాలి

- బాలానగర్, రాజాపూర్ పీఎస్‌లలో శాంతి కమిటీ సమావేశం
- గణేష్ ఉత్సవ కమిటీలకు సూచనలు చేసిన ఎస్సైలు


బాలానగర్‌లో ఉత్సవ కమిటీ సభ్యులతో ఎస్సై నిరంజన్‌రెడ్డి


రాజాపూర్‌లో అవగాహన కల్పిస్తున్న ఎస్సై మల్లారెడ్డి

బాలానగర్: శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని ఎస్సై నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్ లో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగుచర్యలు తీసుకోవాలని కోరారు. గణేష్ విగ్రహాల ఏర్పాటు విషయంపై స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు. లౌడస్పీకర్లు, డీజేలు ఏర్పాటుచేసే వారు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని అన్నారు. సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన అన్ని పార్టీల నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు.

రాజాపూర్: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినచర్యలు తీసుకుంటామని, గణేష్ ఉత్సవాలను సామరస్యంగా నిర్వహించుకోవాలని ఎస్సై మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఆయన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. మండపాలకు అనుమతులు తీసుకోవాలని, గ్రామాల్లో గొడవలు జరుగకుండా ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు.


విద్యార్థులకు సూచనలు ఇస్తున్న డీఐఈవో శంకర్

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
- డీఐఈవో శంకర్

మిడ్జిల్: విద్యార్థులు కష్టపడి, ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఐఈవో శంకర్ పేర్కొన్నారు. ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు నేడు చాలావరకు ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతున్నారని వివరించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు విషయాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం తదితరులున్నారు.

'దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడాలి'

మిడ్జిల్: దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏబీవీపీ జిల్లా సంఘటన కార్యదర్శి అనిల్ తెలిపారు. మండల కేంద్రంలోని ఒకేషనల్ కళాశాలలో సోమవారం ఏబీవీపీ మండల శాఖ కన్వీనర్ శ్రీశైలం ఆధ్వర్యంలో ఏబీవీపీ సైద్ధాంతిక శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు అల్వాల్‌రెడ్డి, తిరుపతి, మక్బూల్, ఏబీవీపీ జడ్చర్ల భాగ్ కన్వీనర్ సుదర్శన్, నాయకులు శ్రీనునాయక్, సంతోష్, నరేష్, అనిల్, ఆంజనేయులు, మహేష్ తదితరులున్నారు.

జేఏసీ దీక్షకు మద్దతుగా నల్లబ్యాడ్జీలతో నిరసన

జడ్చర్ల: హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు, ధర్నాచౌక్‌ను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరామ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా జడ్చర్లలో విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థి జేఏసీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో హరిబాబు, వెంకటేశ్, గోవర్ధన్, చంద్రబాబునాయక్, పవన్, మధు, సాయి, రమేశ్, కిరణ్, రాకేశ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి'

నవాబ్‌పేట: తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వీఆర్‌ఏలకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గోవింద్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో వీఆర్‌ఏల సంఘం నూతన కమిటీ ఎన్నికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. ప్రభుత్వం వీఆర్‌ఏలతో వెట్టి చాకిరి చేయించుకుంటోందన్నారు. అనంతరం గోవింద్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా శేఖర్‌యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచంద్రయ్య, వెంకటయ్య, నర్సయ్య, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

దేపల్లిలో అధికారుల పర్యటన

నవాబ్‌పేట: మండలంలోని దేపల్లి గ్రామంలో సోమవారం మండలాధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రఘు, రాములు, పక్కి తదితరులు ఉన్నారు.

ఇప్పటూర్‌లో వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత పారాయణం

నవాబ్‌పేట: మండలంలోని ఇప్పటూర్ గ్రామంలో సోమవారం మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పాండురంగాచారి ఆధ్వర్యంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర పారాయణాన్ని విశ్వకర్మ సంఘం నాయకులు పఠించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బొజ్జయ్యచారి, వాసు, శ్రీనివాసచారి, సుభాష్ చారి, మల్లేష్, రఘు, మహేష్ తదితరులున్నారు.

బీజేపీ దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాబు



జడ్చర్ల: బీజేపీ దళితమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జడ్చర్లకు చెందిన ఎన్ఎస్.బాబును నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను సోమవారం జడ్చర్లలో బాబు విలేకరులకు చూపించారు. పార్టీని బలోపేతం చేస్తూ, క్షేత్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తీసుకెళ్తానని బాబు పేర్కొన్నారు.

● ఇంటర్వ్యూ

గ్రంథాలయాలను సద్వినియోగపర్చుకోవాలి

- గ్రంథాలయ అధికారి సత్యనారాయణ



మిడ్జిల్ : గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగపర్చుకోవాలని గ్రంథాలయ అధికారి సత్యనారాయణ తెలిపారు. గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకున్నవారికి పుస్తకాలు ఇంటికి ఇచ్చేందుకు అస్కారం ఉంటుందని సోమవారం 'ఆంధ్రజ్యోతి'కిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలను వివరించారు.

మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో ఎన్ని పుస్తకాలున్నాయి.?
గ్రంథాలయంలో పలు నవలలు, కథలు, జనరల్‌నాలెడ్జ్, కాంపిటేటివ్ పుస్తకాలతో పాటు, విద్యార్థులకు సంబంధించిన పలు రకాల పుస్తకాలు ఉన్నాయి. మొత్తం 2,673 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

గ్రంథాలయంలో ఎంతమంది సభ్యత్వం తీసుకున్నారు.?
ప్రస్తుతం 210 మంది సభ్యత్వాన్ని తీసుకున్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి పుస్తకాలు ఇంటికి ఇవ్వడం జరుగుతుంది.

ప్రస్తుతం గ్రంథాలయానికి ఎన్ని దిన పత్రికలు వస్తున్నాయి.?
ప్రస్తుతం ఎనిమిది దినపత్రికలు వస్తున్నాయి, దీంతోపాటు, వార, మాస పత్రికలు కూడా వస్తున్నాయి.

ప్రతినిత్యం గ్రంథాలయానికి ఎంతమంది వస్తుంటారు.?
40నుంచి 50 మంది వరకు వస్తుంటారు. ప్రతి నిత్యం గ్రంథాలయానికి రావటం వల్ల దినపత్రికలతో పాటు, మంచి పుస్తకాలను చదివి జ్ఞానోదయాన్ని పెంపొందించుకోవచ్చు.

సకల జనుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి


లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేస్తున్న ప్రభాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు

బాలానగర్: రాష్ట్రంలోని సకలజనుల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం అన్నివిధాలుగా కృషి చేస్తోందని జడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు పట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ భాగ్యమ్మ పేర్కొన్నారు. సోమవారం బాలానగర్ మండల కేంద్రంతో పాటు, పరిధిలోని గుండేడ గ్రామంలో లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం గ్రామాలలోని వృత్తిపని వారందరికి ఆర్థిక సహకారం అందించి వారికి మెరుగైన జీవనోపాధి కల్పించాలన్న మంచి ఆలోచనతో ఉందన్నారు. అనంతరం ఉడిత్యాల గ్రామ పరిధిలో గల ఈదమ్మగడ్డ తండాలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు బై, బెల్టులు పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లింగునాయక్, టీఆర్ఎస్ జిల్లా యువత ఉపాధ్యక్షుడు వెంకటాచారి, నాయకులు శ్రీనివాసరావు, చెన్నారెడ్డి, జగన్ , నర్సింహులు, భాస్కర్, గంగయ్య, డాక్టర్ రేవతి తదితరులు పాల్గొన్నారు.

పత్తిపంటను పరిశీలించిన జిల్లా వ్యవసాయశాఖ అధికారి


లింగార్షణ బుట్టలో పడిన పురుగులను పరిశీలిస్తున్న డీఏఓ

జడ్చర్ల: మండలంలోని గంగాపురం గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన చెటమోని సత్యయ్యకు చెందిన పత్తిపంటను సోమవారం జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుచరిత, ఏప్‌టీసీ డీపీ హుక్యానాయక్‌లు పరిశీలించారు. పత్తి పంటకు గులాబీ రంగు పురుగులు ఆశించినట్లుగా గుర్తించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తిపంటలో ఎకరాకు 4, 5 లింగార్షణ బుట్టలను అమర్చాలని సూచించారు. బుట్టలలో 6 నుంచి 8 పురుగులు పడిఉంటే గులాబీరంగు పురుగులు సోకినట్లుగా తెలుస్తుందని వివరించారు. ఈ పురుగు నివారణకు ఎకరాకు 1లీటరు నీటిలో 5ఎంఎల్ వేపనూనె, సబ్బుపౌడర్ కలిపి పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో నిషాంత్, ఏఈవో గౌస్‌పాష, రైతులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాలంటూ ప్రజావాణిలో వినతి


ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందిస్తున్న బీసీ సేన నాయకులు

జడ్చర్ల: పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలు విక్రయాలు, సినిమా టాకీస్‌లలో అధిక ధరలతో టికెట్ విక్రయాలు, వైన్‌షాపులలో అధిక ధరలు, మీ సేవా కేంద్రాలలో ఆర్వోఆర్‌కు రూ.50 చొప్పున చార్జీలు, ఇతర సమస్యలపై అధికారులు స్పందించాలంటూ సోమవారం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణిలో బీసీ సేన ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి రాంలాల్‌కు వినతిపత్రం అందించారు. ఈ అంశాలపై ఇప్పటికే పలు పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకువచ్చామని, అయినా అధికారులు స్పందించడం లేదని, ఇప్పటికైనా స్పందించాలని కోరుతూ నాయకులు కృష్ణయాదవ్, హరిబాబు, లోకేశ్‌నాయక్, రాంకొండ, హగమ్, శివకుమార్, రాజు తదితరులు వినతిపత్రం అందించారు.

పాఠశాలల్లో 3- ఆర్స్‌పై పరిశీలన

అడ్డాకుల: విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించడానికి తీసుకొచ్చిన 3-ఆర్స్ విధానంపై పాఠశాలల్లో విద్యాబోధన ఏ విధంగా జరుగుతుందనే విషయాన్ని తెలుసుకోవడానికి ఎంఈఓ నాగయ్య సోమవారం మండలంలోని ముత్యాలంపల్లి, వర్నె, కన్మనూర్ పాఠశాలలను తనిఖీ చేశారు.

‘గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి’

చిన్నచింతకుంట/దేవరకద్ర: ఈనెల 25 నుంచి గణేష్ ఉత్సవాలు సోదరభావంతో అందరు కలిసి మెలసి నిర్వహించుకోవాలని చిన్నచింతకుంట, దేవరకద్ర ఎస్సైలు సతీష్‌కుమార్, అశోక్‌కుమార్ సూచించారు. సోమవారం వారు మాట్లాడుతూ 21, 22 తేదీల్లో ముందస్తుగా ఎక్కడెక్కడ విగ్రహాలను ఏర్పాటు చేస్తారో తమకు సమాచారం ఇవ్వాలని, ఎవరూ డీజేలు వాడకూడదని తెలిపారు. అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎస్. ప్రతాప్‌రెడ్డి, కొండన్న, రమేష్, రాజు, వజీర్‌బాబు, ఆది హన్మంతురెడ్డి, కృష్ణంరాజు, ఆంజనేయులు, బుచ్చన్న, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారించాలని ఎంపీడీఓకు వినతి

భూత్పూర్: మండల కేంద్రంలోని రెండవ వార్డులో తీవ్ర తాగునీటి ఎద్దడి ఉందంటూ సోమవారం ఫిర్యాదుల దినోత్సవం సందర్భంగా ఎంపీడీఓను కలిసి వినతిపత్రం అందించారు. తాగునీటి సమస్యను ఎంపీడీఓకు వివరించారు. దాదాపు రెండు నెలల నుంచి తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని సమస్య తీర్చాలని కాలనీవాసులు ఆయనను కోరారు. స్పందించిన ఆయన గ్రామపంచాయతీ కార్యదర్శిని పిలిపించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని సూచించారు.

‘డ్రైనేజీ సమస్యను తీర్చండి’

దేవరకద్ర: మండలంలోని కౌకుంట్ల గ్రామంలో డ్రైనేజీ అస్థవ్యస్థంగా ఉందని సమస్యను పరిష్కరించాలని గ్రామానికి చెందిన అంజనేయులు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో తహసీల్దార్ చెన్నకిష్టన్నకు దరఖాస్తు ఇచ్చాడు. ఇదే సమస్య గురించి రాజోళి నుంచి ఒక దరఖాస్తు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు.

కొనసాగుతున్న భూ సర్వే


సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

దేవరకద్ర: మండలంలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ అధికారులు భూ సర్వే ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో రెవెన్యూ అధికారులు బృందాలుగా ఏర్పడి ఇంటింటికి తిరుగుతూ భూముల వివరాలు నమోదు చేసుకున్నారు. సోమవారం రేకులంపల్లి గ్రామంలో అధికారులు భూసర్వే నిర్వహించారు.

‘ఇసుక కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోండి’

భూత్పూర్: ఇసుక కోసం గృహనిర్మాణదారులు ఇతర అవసరాలకు వాడుకునే వారు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీఓ లక్ష్మినారాయణ అన్నారు. అడ్డాకుల మండలంలోని కొమ్మిరెడ్డిపల్లి వాగు నుంచి ఇసుకను తీసుకునే అవకాశం ఉందని మీ సేవలో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

‘ఇళ్ల నిర్మాణాల్లో నిబంధనలు సడలించాలి’

చిన్నచింతకుంట: బీడీ కార్మికుల ఇళ్ల మంజూరు, నిర్మాణాల్లో నిబంధనలు సడలించాలని డిమాండ్ చేస్తు సోమవారం ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి సూర్యం, దేవదానం, అరుణ్‌కుమార్ నేతృత్వంలో హైదరాబాద్‌లోని కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ వెల్ఫేర్ అడ్మినిస్ట్రేషన్ భీమేశ్వర్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు.

రుబెల్లా వాక్సినేషన్ విజయవంతం

అడ్డాకుల: కాటవరం ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు రూబెల్లా టీకాలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు యం. ధనలక్ష్మి, ఉపాధ్యాయుని స్వాతి, అంగన్ వాడీ కార్యకర్త నిర్మల, జ్యోతిర్మయి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఔధార్యం

అడ్డాకుల: మండల కేంద్రానికి చెందిన యాదగిరి అనే యువకుడు తాను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు రూ. 10వేల విలువైన నోట్ పుస్తకాలను విద్యార్థులకు అందజేశాడు. ఎస్సై మధుసుధన్ చేతుల మీదుగా విద్యార్థులు నోటు బుక్కులను అందుకున్నారు.

ఆలయాల్లో పోటెత్తిన భక్తులు

● చివరి శ్రావణ సోమవారం కావడంతో తరలివచ్చిన భక్తులు

భూత్పూర్: నెల రోజుల పాటు శ్రావణమాసం సందర్భంగా భక్తులు నిష్టతో దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. అందులో భాగంగా సోమవారం శ్రావణమాసం చివరి రోజు కావడం, అమావాస్య, సూర్యగ్రహణం ఉండడం వల్ల వేదపండితుల సూచనల మేరకు భక్తులు, శివునికి అభిషేకం చేయడానికి దేవాలయాల ముందు బారులు తీరారు. సోమవారం శివరాత్రి కంటే మహాపుణ్యమైన దినంగా భావిస్తూ దేవాలయాల్లో ఉన్న పూజారుల సూచనల మేరకు భక్తులు శివుడికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఆలయంలో తెల్లవారుజామునుంచే భక్తులు శివునికి అభిషేకం చేయడానికి బారులుతీరారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని శివాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రావణమాసానికి ముగింపు పలికారు.


కురుమూర్తి ఆలయంలో భక్తులు

కురుమూర్తికి భారీగా భక్తజనం

చిన్నచింతకుంట: మండలంలోని కురుమూర్తి వెంకటేశ్వరస్వామి క్షేత్రానికి భక్తులు భారీగా తరలివచ్చారు. శ్రావణ సోమవారం సందర్భంగా అమావాస్య పర్వదినం కావడంతో జిల్లా నలుమూలల నుంచి భక్తులు స్వామి దర్శనం కోసం భారీగా వచ్చారు. గుట్టకింద భక్తులు స్వామి వారికి బాసంగాలు పెట్టి తమ మొక్కలను తీర్చుకున్నారు. దీంతో కురుమూర్తి క్షేత్రం గోవిందనామ స్మరణతో పులకించింది. అలాగే మండలంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు రుద్రాభిషేకాలు నిర్వహించారు.


భూత్పూర్ శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

వైభవంగా ఆంజనేయస్వామి పల్లకి సేవ

దేవరకద్ర: శ్రావణ మాసం చివరి సోమవారం అమావాస్య ముగింపు సందర్భంగా మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామంలో ఆంజనేయస్వామి పల్లకి సేవ, పూజా కార్యక్రమాలను భక్తులు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. స్వామి వారిని పల్లకిలో ఉంచి గ్రామ వీధుల గుండా ఊరేగింపు తీశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని దేవస్థాన చైర్మెన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని ఈశ్వరవీరప్పయ్యస్వామి దేవాలయంలో పట్టణానికి చెందిన ఉప్పరి దేవయ్య భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.


అడ్డాకుల రామలింగేశ్వరుడికి పూజలు చేస్తూ..

కందూర్‌కు పోటెత్తిన భక్త జనం

అడ్డాకుల: చరిత్ర ప్రసిద్ధి చెందిన కందూర్ రామలింగేశ్వర స్వామి క్షేత్రం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసం చివరి సోమవారం కావడంతో జిల్లా నలుమూలల నుంచి భక్తులు తెల్లవారు జాము నుంచే భారీగా తరలివచ్చారు. స్వామి వారికి అభిశేఖాలు, అర్చనలు చేశారు. చాలా మంది భక్తులు వంట వార్పు చేసి కల్పవృక్షాల కింద సేదతీరారు.

ఆకట్టుకున్న ఎడ్లబండ్ల ప్రదక్షిణ

● భారీగా హాజరైన ప్రజలు

అడ్డాకుల: మండలంలోని కాటవరం గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద సోమవారం జరిగిన ఎండ్ల బండ్ల ప్రదక్షణ ఆకట్టుకొంది. దేవాలయం చుట్టు ప్రతి ఏటా చివరి శ్రావణ సోమవారం రోజు ఉత్సవాలను నిర్వహిస్తారు. దీనిలో భాగంగా సోమవరం కాటవరం గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసి కనిపించింది.


ఎడ్లబండ్ల ప్రదక్షణను వీక్షిస్తున్న భక్తులు

విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్

● ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ కె.రాము

భూత్పూర్: నేటి యువత చేతుల్లోనే దేశ భవిష్యత్ ఉందని, అది విద్యార్థుల వంతు కూడా ఉందని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ కె.రాము అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ నగర అభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా నూతన కార్యవర్గాన్ని కూడా ఏంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై రాము విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు విద్యారంగంలో రాణిస్తూ సమస్యలపై ఉద్యమం చేయాలని సూచించారు. ఏబీవీపీ 1949 ఢిల్లీలో ఓం ప్రకాష్‌బిహాల్ ప్రొఫెసర్ సంస్థను ఏర్పాటు చేశారని అన్నారు. ఆ నాటి నుంచి నేటి వరకు దేశ వ్యాప్తంగా 33 లక్షల మంది ఏబీవీపీ సభ్యత్వంతో ముందుకు సాగుతున్నారని రాము వివరించారు. విద్యార్థులు యువత దశలోనే అన్ని సమస్యలను ఎదుర్కొని వాటి పరిష్కారం మార్గం కనుక్కోవాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ఏబీవీపీ మండల నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. కార్యదర్శిగా నర్సింహ్మా, సహాయ కార్యదర్శులుగా లక్ష్మినారాయణ, ఆంజనేయులు కృష్ణ, తదితరులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా మధు, చందు, శ్రీను, ఎన్నికయ్యారు. కార్యక్రమంలో విద్యార్ధి నాయకులు తదితరులున్నారు.

మినీ ఇంటర్వ్యూ

నేరాల అదుపునకు చర్యలు తీసుకుంటాం

● సీసీకుంట ఎస్ఐ సతీష్‌కుమార్



చిన్నచింత కుంట: మండలంలో నేరాల అదుపుకు చర్యలు తీసుకుంటున్నామని స్థానిక ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు.

నేరాల అదుపుకు ఎ లాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ప్రతి గ్రామంలోనూ విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నాం. దీనికి తోడుగా బీట్ సిస్టంతో గ్రామస్థాయి నుంచి పోలీసు వ్యవవస్థను పటిష్టపరుస్తున్నాను.

ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజల్లో ఎలాంటి అ గాహనకల్పిస్తున్నారు?

నేరాల గూర్చి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. బాల్యవివాహాలు, దొంగతనాలు, దోపిడీలు, ఏటీఎం సెంటర్ల నిఘా పెంచాం.

మండల కేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ ఎంతవరకూ వచ్చింది?

మండల కేంద్రంలో గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన ఘటనతో, మరింత అప్రమత్తమయ్యాం. మొత్తం 14 సీసీ కెమెరాలు అవసరం ఉంది. దీనికి గానూ ఐజీకి నివేధికలను పంపించాం.

మండలంలో బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

మండలంలోని అనధికారికగా బెల్టుషాపులు పెడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. వాటిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తాం.

పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

● తహసీల్దార్‌కు ఉద్యోగుల వినతి పత్రం

ముసాపేట: తమకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని లేకుంటే సెప్టెంబర్ 1 నుంచి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక రెవెన్యూ ఉద్యోగులు తహసీల్దార్ రాజేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వీఆర్‌ఓల సంఘం జిల్లా అధ్యక్షుడు ఖదీర్, డిప్యూటి తహసీల్దార్ కార్తిక్‌కుమార్, ఉద్యోగులు రమణమూర్తి, కొండప్ప, బాలస్వామి, కుర్మయ్య, చంద్రశేఖర్, మన్యం, చంద్రకాంత్ , లక్ష్మినారాయణ, షాహీన్ , తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్



రాఘవేంద్ర : నక్షత్రం

కూరగాయల ధరలు



రూపాయల్లో..

పచ్చిమిర్చి	80	కాకరకాయ	40
టమాట	60	చౌవులకాయ	30
వంకాయ	60	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జూరాల డిస్ట్రిబ్యూటరీ కాల్వలకు

సాగునీటి నిలిపివేత

- అడ్డుకొనేందుకు రైతుల యత్నం
- వారబందీగా విడుదల చేస్తామంటున్న అధికారులు



అధికారులతో వాదిస్తున్న రైతులు

ఆత్మకూర్: ఖరీఫ్ సాగుకు ఆదిలోనే ఆటంకం ఎదురైంది. రైతు ఇప్పుడిప్పుడే నారుమళ్లు పూర్తి చేసుకొని వరినాట్లు పెడుతుంటే జూరాల ప్రాజెక్టు అధికారులు సోమవారం వారికి షాక్ ఇచ్చారు. ప్రధాన ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్ 0.1 నుంచి రామన్‌పాడు రిజర్వాయర్ వరకు ఉన్న డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సాగునీరు నిలిపివేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హుటాహుటిన ఎగువ నుంచి ప్రాజెక్టుకు నీరు రావడం లేదని ఎడమ కాలువ అనుసంధానంగా ఉన్న డిస్ట్రిబ్యూటరీ కాలువలకు నిలిపివేశారు. డీ -1, డీ -2, డీ -3, డీ- 4, డీ-5, డీ -6, డీ - 7 డిస్ట్రిబ్యూటరీ కాలువతోపాటు డీపీ1, డీపీ2, డీపీ3 కాలువలకు సాగునీరు నిలిపివేయడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు.

అడ్డుకొనే ప్రయత్నం చేసిన రైతులు

జూరాల ప్రాజెక్టు అధికారులు ప్రధాన ఎడమ కాలువకు అనుసంధానంగా ఉన్న కాలువలకు సాగునీరు నిలిపివేస్తుండగా మూలమళ్ల, నందిమళ్ల గ్రామాల వద్ద ఉన్న రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఇప్పుడే పైర్లు వేసుకుంటున్నాం. అంతలోనే సాగునీరు నిలిపివేస్తే ఎలా అని అడ్డుకొనే ప్రయత్నం చేసినట్లు తెలిసింది.

అధికారుల తీరుపై రైతుల మండిపాటు

జూరాల ప్రాజెక్టులో నీరు తగ్గినప్పుడు ప్రధాన ఎడమ కాలువ ద్వారా దిగువకు పోకుండా తగ్గించాలని కానీ అనుసంధాన డిస్ట్రిబ్యూటరీ కాలువల ద్వారా సాగునీరు బందు చేస్తే ఎలా అని పలు గ్రామాల రైతులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 316.64 నీటి లెవెల్ ఉండగా ప్రధాన ఎడమ కాలువ ద్వారా 1.9 ఎత్తు షట్టర్‌లను ఎత్తి 1200 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టులో నీరు అందచేయాలంటే ఎడమ కాలువ ద్వారా దిగువకు ఎక్కువ పోకుండా ఆపుకోవాల్సిన అధికారులు పిల్ల కాలువలను బందు చేయిస్తే ఏం ప్రయోజనం ఉంటుందని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు.

వారబందీగా నీటి విడుదల....

ప్రాజెక్టులో నీటి లేని కారణంగానే డిస్ట్రిబ్యూటరీ కాలువలను బందు చేశామని, ఎగువ నుంచి ప్రాజెక్టు నీరు రావడం లేదు. ప్రధాన ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల కొనసాగిన డిస్ట్రిబ్యూటరీ కాలువలకు మాత్రం రెండు రోజులకు ఒక్కసారి వదిలే ప్రయత్నం చేస్తాం. రైతులు సహకరించాలి.

- శ్రీధర్, జూరాల ప్రాజెక్టు ఈఈ

రైతుల పక్షాన ఆందోళన చేస్తాం

ప్రధాన ఎడమ కాలువ ద్వారా అధికారులు ఇష్టానుసారంగా కిందికి సాగునీటిని వదులుతూ ఈ ప్రాంత రైతులను ఇబ్బందికి గురి చేయడానికి డిస్ట్రిబ్యూటరీ కాలువలు బందు చేయడం ఎంతవరకు న్యాయమని టీడీపీ ఆత్మకూర్ మండల నాయకులు రామలక్ష్మారెడ్డి, బాలకిష్టారెడ్డి, ఎస్‌టీడీ శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యుడు అశ్వినికుమార్, పుట్నాల రమేష్, తిరుపతయ్యగౌడ్, సర్పంచు వెంకటేష్ ప్రశ్నించారు. వారబందీ పేరుతో ఆత్మకూర్, అమరచింత మండలాల రైతులకు ఇబ్బంది కల్గించాలని చూస్తే వారిపక్షాన పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. రైతులు వరినాట్లు పెట్టుకుంటున్న ఈ సమయంలో ప్రాజెక్టు చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా డిస్ట్రిబ్యూటరీ కాలువలు నిలిపివేసి వారబందీ అనడం సిగ్గు చేటు అయిన విషయమని వారు పేర్కొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల అరెస్ట్

గద్వాలక్రైం: జోగుళాంబ గద్వాల జిల్లాలో సోమవారం నలుగురు బెట్టింగ్ రాయుళ్లను అరెస్టు చేసినట్లు పట్టణ ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. గతంలో 15 మంది నిర్వాహకులను అరెస్టు చేసిన విషయం విదితమే. మొదట వేణు అపార్ట్‌మెంట్‌లో ప్రధాన నిందితుడైన అయిజకు చెందిన రాఘవాచారితో వీరికి సత్సంబంధాలుండి నిర్వాహకులుగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించి వీరిని అదుపులోకి తీసుకున్నారు. సోమవారం అరెస్టు చేసినవారిలో గద్వాలకు చెందిన ధనX సింగ్, నరేష్ గౌడ్, అయిజకు చెందిన ఏబు, కర్నూల్‌కు చెందిన మాధవకృష్ణతోపా టు గద్వాల పట్టణ ఎస్‌ఐ అదుపులోకి తీసుకుని వారి నుంచి నాలుగు సెల్‌ఫోనX లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

విధి నిర్వహణలో ఆగిన ఉపాధ్యాయుడి ఊపిరి !

- కన్నీటిపర్యంతమైనతోటి ఉపాధ్యాయులు

మానవపాడు : విధినిర్వహణలో ఓ ఉపాధ్యాయుడు మృతిచెందిన సంఘటన జోగుళాంబ గద్వాల జిల్లా మానవపాడులో సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మానవపాడు జిల్లా పరిషతX ఉన్నత పాఠశాలలో 23మంది ఉపాధ్యాయులున్నారు. వారిలో రామిరెడ్డి అనే ఉపాధ్యాయుడు 24జూలై 2009లో బదిలీపై మానవపాడుకు వచ్చారు. సోమవారం మధ్యాహ్నం 2గంటల సమయంలో కాస్త అస్వస్థతగా ఉందని తోటి ఉపాధ్యాయులతో చెప్పాడు. భోజన విరామం తర్వాత క్లాస్ లేకపోవడంతో విశ్రాంతి గదిలో కుర్చీలో సేద తీరుతూ ఒక్కసారిగా కింద పడిపోయాడు. శబ్ధం రావడంతో గదిలోకి ఉపాధ్యాయులు వెళ్లి చూడగా అచేతనస్థితిలో రామిరెడ్డి ఉన్నాడు. వెంటనే అతన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో కర్నూల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించా రు. అప్పటివరకు అందరితో కలిసి భోజనం చేసిన రామిరెడ్డి తమతో లేడని తెలిసి తోటి ఉపాధ్యాయులు కన్నీటిపర్యంతమయ్యారు. రామిరెడ్డి వివాదాలకు దూరంగా ఉంటూ, ఎంతో ఆప్యాయంగా పలకరించేవారని తోటిఉపాధ్యాయులు తెలిపారు. ఎనిమిదేళ్లుగా విద్యార్థులతోనే కాకుండా తల్లిదండ్రులతోనూ మంచి అనుబంధం ఉందని ఉపాధ్యాయులు మురళీధర్, రామేష్‌గుప్త, నాగేందర్‌రావు, మద్దిలేటిలు తెలిపారు. రామిరెడ్డి మృతికి డీఈఓ వేణుగోపాల్ సంతాపం తెలిపినట్లు చెప్పారు. రామిరెడ్డికి భార్య వేణమ్మ, ఇద్దరు కూమార్తెలున్నారు. ఈయన స్వగ్రామం అయిజ మండలం చిన్నతాండ్రపాడు. మంగళవారం స్వగ్రామంలోనే అంత్యక్రియలు జరగనున్నాయి. ఆయన మృతికి సంతాపంగా మంగళవారం పాఠశాలకు సెలవు ప్రకటించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.



రామిరెడ్డి(ఫైల్)

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

నాగర్‌కర్నూల్ క్రైం : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులు మృతిచెందారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో యువ రైతు కుర్వ మొగులాల్(32) మృతి చెందినట్లు ఎస్సై పురుషోత్తం సోమవారం తెలిపారు. నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని మంతటి గ్రామానికి చెందిన మొగులాల్ పత్తి చేనుకు క్రిమిసంహారక మందు కొట్టేందు కు అత్తగారి దగ్గర తైవాన్ స్ప్రే పంప్ తెచ్చేందుకు పెద్దముద్దనూరు గ్రామానికి ద్విచక్రవాహనంపై ఆదివారం సాయంత్రం వెళ్తుండగా వనపట్ల స్టేజి సమీపంలో ఇండికా కారు ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. హైదరాబాద్‌కు చెందినకొందరు ఇండికా కారులో దైవదర్శనం కోసం నాయినోనిపల్లి మైసమ్మ దగ్గరకు వెళ్లి తిరిగి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. మృతుడి భార్య పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బాధిత కుటుంబానికిఅప్పజెప్పినట్లు ఎస్సై తెలిపారు.

బైక్ ప్రమాదంలో యువకుడు..

నారాయణపేటటౌన్: బైక్ ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేట మండలం పెద్దజట్రం వద్ద సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పెద్దజట్రం గ్రామానికి చెందిన అరుణ్‌కుమార్, రాజేష్‌లు బైక్‌పై పేటకు వెళ్తుండగా చిన్నజట్రం వద్ద రోడ్డుపై ఆంజనేయులు అనేవ్యక్తి రావడంతో అతన్ని ఢీకొట్టారు. దాంతో అరుణ్‌కుమార్ తలకు తీవ్ర గాయాలుకాగా, వెనుకనున్న రాజేష్‌కు గాయాలు కాలేదు. ఆంజనేయులు కాలుకు గాయమైంది. అరుణ్‌కుమార్‌ను చికిత్స కోసం పేట ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయగా పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. అరుణ్‌కుమార్ చికిత్స పొందుతూ ఉదయం మృతిచెందినట్లు బసవాపురం రాజు ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ యాదగిరి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మధుసూదనX గౌడ్ తెలిపారు.

డీసీఎం ఢీకొని ఒకరు..

కృష్ణ: డీసీఎం ఢీకొని బైక్ నడుపుతున్న వ్యక్తి మృతిచెందిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా కృష్ణమండలం గుడెబల్లూర్ గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే కర్ణాటక రాష్ట్రం సిరివార్ గ్రామానికి చెందిన కిరణ్ (39) తన బైక్‌పై మక్తల్‌కు వెళ్తుండగా హైదరాబాద్ నుంచి వస్తున్న డీసీఎం బైకును ఢీకొట్టడంతో కిరణ్ తీవ్రంగా గాయపడి మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ఆసుపత్రికి తరలించామన్నారు.

వివాహిత అదృశ్యం: కేసు నమోదు



విమలాబాయి

మిడ్జిల్ :మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం భైరంపల్లి గ్రామానికి చెందిన విమలాబాయి ఈ నెల 19 నుంచి కనిపించటంలేదని ఎస్సై ఆవు ల సైదులు సోమవారం తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. భైరంపల్లికి చెందిన విఠోబ భార్య విమలాబాయి ఈ నెల 19న ఇంటినుంచి బయటకు వె ళ్లి తిరిగిరాకపోవడంతో బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె తమ్ముడు లక్ష్మీకాంత్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు తెలిపారు. తెలిసిన వారు మిడ్జిల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సెల్ నెంబర్, 9440900911కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని ఎస్సై ఆవుల సైదులు కోరారు.

విద్యార్థి అదృశ్యం



నాగరాజు

ఇటిక్యాలరూరల్ : జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల పరిధిలోని ఉదండాపురం గ్రామానికి చెందిన నాగరాజు అనే విద్యార్థి అదృశ్యమైన ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఇటిక్యాల ఎస్‌ఐ జగదీశ్వర్ కథనం ప్రకారం హైదరాబాదు నారాయణ కాలేజ్‌లో ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థి నాగరాజు ఆదివారం ఇంటినుంచి తల్లిదండ్రులు ఇచ్చిన సెల్‌ఫోన్ తీసుకుని బయలుదేరాడు. ఆదివారం సాయంత్రం దాకా సెల్‌ఫోన్ అందుబాటులో ఉందని, అనంతరం అందుబాటు లో లేకపోవడంతో కాలేజ్‌లో ఆరా తీయగా అక్కడికి వెళ్లకపోవడంతో సోమవారం ఇటిక్యాల ఎస్‌ఐకి ఫిర్యాదు చేశారు. విద్యార్థి అదృశ్యం అనుమానాస్పదంగా ఉందని, పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

పిలిస్తే పలికే శివాంజనేయుడు


- 1991లో బీకే రెడ్డి కాలనీలో శివాంజనేయ మందిరం ఏర్పాటు
- మనసులోని కోరికలు తీరుతాయనే నమ్మకం
- రోజురోజుకు పెరుగుతున్న భక్తుల రద్దీ



ఆలయ ముఖద్వారం, గణపతి చెంత భక్తులు పూజలు



నవగ్రహాల మండపం శివాంజనేయుడు



గర్భాశయంలో కొలువుదీరిన ఉద్భవ లింగం

బీకేరెడ్డికాలనీ (భగీరథకాలనీ): పిలిస్తే పలికే దైవం బీకేరెడ్డికాలనీలోని శివాంజనేయుడి ఆలయంలో వెలసిన శివుడు. భక్తులు నిష్ఠతో కొలిస్తే మనస్సులోని కోరికలు తీరు తాయని భక్తులు నమ్ముతారు. పాలమూరు పట్టణ శివా రులో నూతనంగా బెక్కరి బాలకిష్టరెడ్డి కాలనీ ఏర్పడ్డ సమయంలోనే శేషాద్రినగర్, మర్లు, బీకేరెడ్డి కాలనీవాసులకు అనువుగా ఉండే స్థలంలో శివరామాంజనేయ మందిర నిర్మాణాన్ని చేపట్టారు. అప్పటి మున్సిపల్ చైర్‌పర్సX బెక్కరి బాలకిష్టరెడ్డి ఈ ఆలయాలను నిర్మించడం జరిగింది. మందిర నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి దేవాదాయ శాఖ సర్వ శ్రేయోనిధి నుంచి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించింది 1991లో ఆలయంలో శివలింగం ప్రతిష్టించడం జరిగింది. ఇక్కడి శివలింగానికి ప్రత్యేకత ఉంది. శివలింగాలలో అంత్యంత విశిష్టత కల్గినది ఇక్కడి శివలింగానికి మొలతో తోలుచని, శిల్పి చెక్కనిధి స్వయంగా గంగాజలంలో ప్రవాహానికి లింగాకృతి కల్గిన లింగం కావడం విశేషం. ఇలాంటిది కాశి విశ్వేరుడు ఇక్కడి లింగం ఒక్కటేనని ఇక్కడి శివుడిని కొలిస్తే కాశీ విశ్వేశ్వరుడిని కొలిచినంతటి పుణ్య ఫలం దక్కుతుందని కాలనీ వాసులు, నిత్యం భక్తులు చెబుతుంటారు. ప్రతి శని, సోమవారం రోజుల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకుంటారు. కాలనీ ప్రజలు శివాలయ ప్రాంగణంలో గణపతి కట్ట, నవగ్రహాలు, శమి వృక్షం, రావి వృక్షం ఉండడం చేంత అన్ని విధాల భక్తులకు సౌకర్యాలు, ఒకే చోట అన్ని ఉండటం మూలంగా వివిధ రకాల పూజలకు అనువైన స్థలం శ్రీ శివాంజనేయ ఆలయం ప్రతి పౌర్ణమి రోజు సామూహిక వ్రతాలు శని, సోమ వారాల్లో భక్త బృందం వారిచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఆలయ సంక్షేమ కమిటి సభ్యులు.

• స్థల మహత్యం బాగుంది



పురాతన ఆలయం శివాంజనేయస్వామి దేవాలయం 27 ఏళ్లగా అర్చక పూజారిగా భక్తులకు సేవ చేస్తున్నాను. భక్తులు కోరుకున్న కోర్కెలు తప్పక తీర్చును. ఇక్కడి శివాంజనేయులు మందిరంలో నిత్య పూజలు, పండుగలు, పర్వదినాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

- ఆలయ ప్రధానార్చకులు అనంతయ్య

• ఆరోగ్యవంత జీవితాన్ని గడుపుతున్నా



మా కాలనీలోని శివాంజనేయ స్వామిని నిత్యం దర్శించుకుంటాను. నాలుగేళ్లగా కొలుస్తున్నా. దేవుడి దయతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతున్నాను. గతంలో కామెర్ల వ్యాధితో బాధపడేవాన్ని.ఇప్పుడు అలాంటి వ్యాధులు అన్నీ దూరమ య్యాయి.అంతాశివయ్య లీల(దయ).

- గోద సత్యనారాయణ గౌడ్, భక్తుడు

• కోరిన కోరికలు తీరుతాయి



నేను 18 ఏళ్ళుగా ఈ దేవాలయానికి వస్తున్నాను. ఇక్కడ మొక్కులు మొక్కితే కోరిన కోరికలు తీరుతాయి. ఆలయంలో నిత్యపూజలు నిర్వహిస్తుంటారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతుంటారు. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో ఏర్పాట్లు చేయడం జరుగుతుంది. తనవంతు కార్యక్రమాలకు సహకారం అందిస్తాను. కుటుంబ సభ్యులతో కలిసి నిత్యం శివుడిని దర్శించుకుంటాను.

- రంగినేని మన్మోహన్, భక్తుడు

హరితహారాన్ని వేగవంతం చేయాలి

మహబూబ్‌నగర్ టౌన్: జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మొక్కలను నాటాలని అధికారులను కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషX సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల అధికారులతో ఆయన మాట్లాడారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవిశాఖ అధికారి గంగిరెడ్డి, జెడ్పీ సీఈఓ కొమరయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

28న కలెక్టరేట్ ముందు ధర్నా

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ నాయకులు సోమవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉద్యోగులను కలుపుకొని, టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 28న కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లాఅధ్యక్ష, కార్యదర్శులు రఘుపాల్, రవికుమార్ తెలిపారు. ధర్నాను విజయవంతం చేయాలని వారు కోరారు.

'కాయి' కి ఒలింపిక్ గుర్తింపు

మహబూబ్‌నగర్ క్రీడలు: కరాటే అసోసియేషX ఆఫ్ ఇండియా (కాయి)కి ఒలింపిక్‌లో గుర్తింపు రావడం హర్షనీయమని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, జిల్లా కరాటే సంఘం నాయకులు రవికుమార్, కనకంయాదవ్, కృష్ణయ్య, జహంగీర్‌పాషాఖాద్రి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

డీఈఓకు పుష్పగుచ్ఛం అందజేత

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రశంసాపత్రం పొందిన డీఈఓ సోమిరెడ్డిని సోమవారం తెలంగాణ స్టేట్ గజిటెడ్ హె డ్మాస్టర్స్ అసోసియేషX నాయకులు అభినందించి పుష్పగుచ్ఛం అందజేశారు. నాయకులు మురళికృష్ణ, సుదర్శX , వెంకటేశ్వర్లు, జగదీశX కుమార్, రాజేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఓ మొక్క నాటాలి

- ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యాదగిరి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో ప్రతి విద్యార్థి పాల్గొని ఓ మొక్క నాటాలని ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో ఎనX ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మెగా హరితహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణ పరిరక్షణ దోహదపడిన వారమవుతామన్నారు. ఎనX ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవికుమార్, రాఘవేందర్ రెడ్డి, డాక్టర్ శంకర్, ఎనX .సుభాషిణి, ఎల్. మహేష్, ఫిజికల్ డైరెక్టర్ డి.డెవిడ్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎంవీఎస్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్న విద్యార్థులు

టీటీడీఓ బహుమతుల ప్రదానం

మహబూబ్‌నగర్ టౌన్: తిరుమల తిరుపతి హిందూ ధర్మ ప్రచార పరిషX ఇటీవల నిర్వహించిన 34వ సనాతన ధార్మిక పరీక్షల్లో జిల్లా ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన వారికి సోమవారం అవార్డులను ప్రదానం చేశారు. అవార్డు పొందిన విద్యార్థులకు జిల్లా దేవాలయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ ప్రశంసా పత్రాలను అందజేశారు. టీటీడీ రామాచారి, భరద్వాజ, కేశవులు, కె.లక్ష్మీ నారాయణ, పాండురంగం పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం

మహబూబ్‌నగర్ న్యూటౌన్: ఆకలితో ఉన్న వారికి అన్నదానం చేయడం గొప్పవిషయమని మార్కెట్‌కమిటీ చైర్మX సి.రాజేశ్వర్ అన్నారు. న్యూటౌX ఫ్రెండ్స్ అసోసియేషX ఆధ్వర్యంలో ప్రతి రోజు చేపట్టే పేదలకు అన్నదానం కార్యక్రమానికి సోమవారం ఆయన హాజరై అన్నదానం చేశారు. కార్యక్రమంలో శివప్రసాద్‌రావు, జి.శ్రీనివాస్, ఎనX .సురెందర్, రమేష్‌రెడ్డి, శ్యాంసుందర్, ఇబ్రహీం, డీ.కృష్ణ, సతీష్‌రెడ్డి, బురానొద్దిX , వాసునాయక్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన కౌన్సిలర్

రాజేంద్రనగర్: పట్టణంలోని క్రిస్టియX పల్లిలో సోమవారం కౌన్సిలర్ ప్రసన్నఆనంద్‌గౌడ్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. నాయకులు ఆనంద్‌కుమార్‌గౌడ్,హీరాం, థైమాX , శ్రడక్. జయరాజు, శ్యామెల్, పల్లెరవి, ప్రవీణ్, క్రాంతి, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్

తిరుమల	జయజానకీ నాయక
బాలాజీ	లై
వెంకటాద్రి	ఫిదా
వెంకటేశ్వర గోల్డ్	నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	ఆనందోబ్రహ్మ
మహేశ్వరి	ప్రతిక్షణం
శ్రీకృష్ణ	టాయ్‌లెట్

కూరగాయల ధరలు



టమాట	50	క్యాప్సికమ్	44
వంకాయ	30	దొండకాయ	24
చిక్కుడు	32	దోస	20
పచ్చిమిర్చి	32	బిర్నీస్	40
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సోరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	24	ఆలుగడ్డ	16
క్యాబేజి	24	కీరదోస	24
క్యారెట్	70	ఉల్లిగడ్డ	30

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుతX అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆప్‌రేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhrajyothy

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

'పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి'

కోస్గి: ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సీపీఎస్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామర్తి రాజశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని వివిధ ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1ని బ్లాక్‌డేగా పాటిస్తూ వారంతా తమ సెలవు పత్రాలను ఎంపీడీఓ, తహసీల్దార్, ఎమ్మార్సీ కార్యాలయాల్లో అధికారులకు అందించారు.

సెలవులు మంజూరు చేయాలని ఎంపీడీఓకు వినతి

మాగనూర్: కాంట్రిబ్యూషనX పెన్షనX స్కీంను రద్దుచేసి పాత పెన్షనX విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 1న ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సామూహిక సెలవుపెట్టి నిరసన వ్యక్తం చేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శులు రఘువీర్ మనోహర్‌రెడ్డి, స్వామినాథ్, ఈఓపీఆర్డీ శ్రీనివాస్, రామకృష్ణలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీఓ సీతరావమ్మకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కార్యదర్శులు నాగిరెడ్డి, నర్సింహారెడ్డి, తిమ్మప్ప, సుష్మా, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

'నాయీ బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలి'

కృష్ణ: రాష్ట్రంలోని నాయీ బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు, మండల అధ్యక్షుడు ఏకే.లక్ష్మణ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. నాయీ బ్రాహ్మణులకు ప్రభుత్వం మూడెకరాల భూమి, గ్రామాల్లోని బ్రాహ్మణులకు 500 గజాల ఇంటి స్థలం, 15 మందికి కలిపి రూ.30లక్షల రుణాలు, పిల్లలకు విద్య, ఉపాధితో పాటు ఆర్థిక, రాజకీయ రంగాల్లో అవకాశం కల్పించి న్యాయం చేయాలని వారు కోరారు. సమావేశంలో సంఘం నాయకులు శరణప్ప, రఘు, హన్మంతు, నర్సప్ప తదితరులున్నారు.

'మధ్యాహ్న భోజన కార్మికుల ఉపాధిని దెబ్బతీయొద్దు'

కోస్గి: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులుగా ఎంతో కాలంగా కొనసాగుతున్న వారి ఉపాధిని దెబ్బతీయొద్దని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు రిలే దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ తీరును నిరసించారు. రిలే దీక్షలో ఏజెన్సీ మహిళలు సుశీల, చంద్రమ్మ, లక్ష్మమ్మ, షబానాబేగం తదితరులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసనలో సంఘం జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షుడు రాంమోహన్, జిల్లా నాయకులు హన్మంతు, శివయ్య, బ్యాగరిరాములు, గందె.వెంకటయ్య, గోవిందమ్మ, మంగమ్మ, బాలమణి, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి జయంతి

మక్తల్: దివంగత చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి జయంతిని సోమవారం టీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పడమటి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మనX నర్సింహాగౌడ్, ఎంపీటీసీ శివశంకర్‌రెడ్డి, కావలిశ్రీహరి, టీఆర్ఎస్ నాయకులు ఆశిరెడ్డి, నాగిరెడ్డి, నర్సింహారెడ్డి, చిన్న హన్మంతు, మహ్మద్, రాజామహేందర్‌రెడ్డి, గోపిగౌడ్, విజయ్‌గౌడ్, రాజు, భీంరెడ్డి, మహిపాల్‌రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

24న మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్

కోస్గి రూరల్: కోస్గి మండల స్థాయి అండర్-14, అండర్-17 మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను గురువారం కోస్గి పట్టణంలోని శాంతినికేతనX ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు జడ్పీహెచX ఎస్ పీడీ పాపిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. డీఈవో ఆదేశానుసారం నిర్వహిస్తున్న ఈ పోటీల్లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొనాలని కోరారు. బుధవారం సాయంత్రం 5గంటలలోగా పాల్గొనే జట్లు తమ పూర్తి వివరాలు అందించాలని ఆయన పేర్కొన్నారు.

24న ఆర్మీ రిక్రూట్‌మెంట్‌కు సెలక్షనX

మక్తల్: స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఈనెల 24న ఉదయం 8గంటల నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ కోసం సెలక్షనX నిర్వహించడం జరుగుతుందని స్థానిక రేఖా కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9550083042, 8074569085 సెల్ నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

- కోస్గి, మద్దూర్‌లలో జాంధ్ర కులస్తుల ఆధ్వర్యంలో స్వామివారికి పల్లకీసేవ, ఊరేగింపు, ప్రత్యేక కార్యక్రమాలు
- సోమవారం అమావాస్యతో ఆలయాలకు పోటెత్తిన భక్తులు



ఊట్కూర్‌లో రామలింగేశ్వర స్వామి రథోత్సవం దృశ్యం



మద్దూర్‌లో పల్లకీసేవ ఉత్సవంలో జాంధ్ర కులస్తులు (అంతర చిత్రంలో) కోస్గిలో నీలకంఠస్వామి ఊరేగింపు

ఘనంగా నీలకంఠుడి ఉత్సవాలు

కోస్గి: పట్టణంలో కొలువైన నీలకంఠ స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం శ్రావణమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని పట్టణంలోని నీలకంఠస్వామి ఆలయం నుంచి స్వామి ఉత్సవ విగ్రహంతో పల్లకీసేవ నిర్వహించారు. కురిహినిశెట్టి సంఘం ఆధ్వర్యంలో సభ్యులు ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, ఉత్సవ విగ్రహాన్ని గంగాస్నానం చేసేందుకు పల్లకీలో ఊరేగింపు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి నీటిబిందెను తీసుకొస్తూ మహిళలు ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం నీలకంఠ దేవాలయం ఆవరణలో యువకులు ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించి, అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కామర్తి రామకృష్ణ, అచ్చుగట్లశరణప్ప, బసన్న, శ్రీనివాస్, బుడ్డప్ప, రాంబాబు, శంకర్, బస్వరాజ్, ఉమాశంకర్, చంద్రశేఖర్, సత్యకుమార్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

మద్దూర్‌లో : మండల కేంద్రంలో నీలకంఠస్వామి పల్లకీ సేవను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకీసేవ ఊరేగింపు ఉత్సవాన్ని మేళతాళాల మధ్య గ్రామ పురవీధుల గుండా నిర్వహిస్తూ స్థానిక ఆలయానికి చేరుకున్నారు. అనంతరం స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రసాద వితరణ చేశారు. నీలకంఠ యువజన సేవాసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో జాంధ్ర కులస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఖాజీపూర్‌లో ఆంజనేయస్వామి జల్దోత్సవం

మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో ఆంజనేయస్వామి జల్దోత్సవ, జాతర మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. స్థానిక ఆంజనేయస్వామి ఆలయం నుంచి జల్దోత్సవ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మాగనూర్‌లో: స్థానిక హనుమానX దేవాలయంలో శ్రావణమాసం అమావాస్య సందర్భంగా సోమవారం మాగనూర్ పెద్దవాగు నుంచి ఆంజనేయస్వామికి జల్దిబిందెతో నీటిని తీసుకువచ్చి జలాభిషేకం, పంచామృత అభిషేకం, సింధూరం, మహా మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సత్యప్ప, అశోక్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, వాకిటిఅశోక్, కృష్ణయ్య, ఆంజనేయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కిటకిటలాడిన దేవాలయాలు

శ్రావణమాసం ముగింపు సందర్భంగా మాగనూర్ మండలంలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం అమావాస్య విశిష్ఠత సంతరించుకుందనే నమ్మకంతో భక్తులు ఆలయాలకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమాల్లో సర్పంచX పూలావతి, జడ్పీటీసీ సరిత, ఎంపీటీసీ అంజనమ్మ, ఉపసర్పంచX రాధా రమేష్‌గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

ఎక్లాస్‌పూర్‌లో హోమం..

నర్వ: శ్రావణమాసం సోమవారం ముగింపు సందర్భంగా సోమవారం మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామ దేవాలయంలో భక్తులు హోమం నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కురుమూర్తి దేవాలయంలో భక్తులు తాకిడి అధికంగా కానవచ్చింది.

మల్లికార్జునస్వామి దేవాలయంలో లక్ష బిల్వార్చన

మక్తల్: స్థానిక మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం వేద పండితుడు తిప్పయ్య స్వామి ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 108 మంది దంపతులతో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఊట్కూర్‌లో రామలింగేశ్వరస్వామి రథోత్సవం

ఊట్కూర్ : మండలంలోని పూలిమామిడిలో వెలిసిన రామలింగేశ్వరస్వామి రథోత్సవం సోమవారం సాయంత్రం వైభవంగా జరిగింది. గోవిందనామ స్మరణతో ప్రజలు రథాన్ని లాగుతూ ముందుకు కదిలించారు. ఎమ్మెల్యే చిట్టెం రాంమోహనX రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకట్రామారెడ్డి, మాజీ ఎంపీటీసీ సుదర్శనX రెడ్డితో పాటు, వరకటం జగన్నాథ్‌రెడ్డి ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచX జ్యోతి, ఎంపీటీసీ శ్రీనివాస్, రేణుకా, మాజీ సర్పంచX సూరయ్యగౌడ్, బీజేపీ నాయకులు విజయనX గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

బసవన్న శివాలయంలో గాయత్రీ యజ్ఞం

ఊట్కూర్ పట్టణంలోని చెరువుకట్ట వద్ద బసవన్న శివాలయంలో ఆర్యసమాజం ఆధ్వర్యంలో గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహించారు. లోక కల్యాణార్థం నిర్వహించిన ఈ యజ్ఞంతో అందరికీ సుఖ సంతోషాలు కల్గుతాయని నిర్వాహకుడు కనకప్పఆర్య తెలిపారు.

'తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి'

కృష్ణ: సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమశేఖర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన తహసిల్ కార్యాలయంలో తహసీల్దార్ యతీరాజ్‌కు వినతిపత్రాన్ని అందించి, మాట్లాడారు. రజాకార్ల వారసత్వంతో ఏర్పడిన మజ్లిస్ పార్టీ నొచ్చుకుంటుందనే భయంతోనే టీఆర్ఎస్ ప్రభుత్వం విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలని, లేకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలపై జెండాలను ఎగురవేస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మజ్జిగసురేష్, నర్సప్ప, ఊసెనప్ప, దండు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీ పటిష్టతకు కృషి'

నర్వ: మండలంలో బీజేపీ పార్టీ పటిష్టతకు కృషి చేద్దామని బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఆంజనేయులు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గద్దెనెక్కక ముందు కేసీఆర్ ఇచ్చిన మాటలను ఏఒక్కటి నెరవేర్చడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులను, సంక్షేమ పథకాలు తమ ప్రభుత్వానివే అని చాటుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీడీ కార్మికులకు కేంద్ర ప్రభుత్వమందించే సంక్షేమ పథకం కోసం కార్మికులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఆయా సమస్యలపై స్థానిక తహసిల్ ముందు జరిగే ధర్నాకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, పార్టీ శ్రేణులు తహసీల్దార్ కార్యాలయానికి తరలిరావాలని ఆయన కోరారు.

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాథమ్
రాఘవేంద్ర : దుంగల్
మద్దూర్
సత్యనారాయణ : ఫిదా
కోస్గి
శ్రీలక్ష్మి : లై

• ఇంటర్వ్యూ

భూనీడ్ గ్రామాభివృద్ధి కోసం కృషి

• **సర్పంచX మైపాల్‌గౌడ్**



మద్దూర్ : భూనీడ్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నానని ఆ గ్రామ సర్పంచX మైపాల్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'కిచ్చిన ఇంటర్వ్యూలో పలు అంశాలను వివ రించారు.

గ్రామాభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

అత్యవసర సమస్యలను ముందుగా ఎంపిక చేసుకొని వాటిని ప్రాధాన్యతాక్రమంగా ఒక్కొక్కటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నా.

పారిశుధ్య సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

డ్రైనేజీ, అంతర్గత రోడ్ల నిర్మాణం ప్రతి ఆరునెలలకోసారి మురుగు కాలువల పూడికతీత, వీధుల పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, బ్లీచింగ్ పౌడర్ చల్లడం తదితర వాటిపై గ్రామస్థులకు అవగాహన కల్పించడం వంటి చర్యలు తీసుకుంటున్నాం.

ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందుతున్నాయా.?

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవడమే కాకుండా, పథకాల సద్వినియోగంపై గ్రామస్థులకు అవగాహన కల్పించడం జరుగుతోంది.

మూడేళ్ల పాలనలో మీరు గ్రామాభివృద్ధి కోసం చేపట్టిన పనులు మీకు సంతృప్తినిచ్చాయా.?

సర్పంచX గా ఎన్నికైన నాటి నుంచి చేపట్టిన పనులపై సంతృప్తిగానే ఉన్నా మరింత అభివృద్ధి చేయాలనేది నా ఆకాంక్ష.

ప్రభుత్వం నుంచి గ్రామాభివృద్ధి కోసం ఏం ఆశిస్తున్నారు.?

మండలంలోనే పెద్దదైన తమ గ్రామంలో సంక్షేమ హాస్టల్, పీహెచX సీ ఏర్పాటు, భూనీడ్-వింజమూర్ రోడ్డు అభివృద్ధే భవిష్యతX లక్ష్యం. వీటి సాధనకు స్థానిక ఎంపీ, మంత్రుల సహకారం కోరాం. దీనిపై వారు సానుకూలంగా స్పందించారు.

1న సామూహిక సెలవుకు టీటీయూ మద్దతు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్ 1న నిర్వహించనున్న సామూహిక సెలవుకు తెలంగాణ ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సంఘం జిల్లా అధ్యక్షుడు జుర్రు నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం వెంటనే సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామూహిక సెలవుకు ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు సెలవు పెట్టాలని పేర్కొన్నారు.

బకాయి వేతనాలు ఇప్పించాలి

- కలెక్టర్‌ను కలిసిన సత్యసాయి వాటర్‌వర్క్స్ కార్మికులు

కలెక్టరేట్ : సత్యసాయి వాటర్‌స్కీమ్ ప్రాజెక్టులో పనిచేస్తున్న తమకు నాలుగునెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని సత్యసాయి వాటర్ వర్క్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ అనుబంధం) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి కార్మికులు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు కిరణ్, శ్రీనివాసు, ఏ.బీ బుట్లో, సి.వెంకటేష్ తదితరులు మాట్లాడుతూ ప్ర స్తుతం వాటర్‌స్కీమ్ ప్రాజెక్టును ఎల్‌అండ్‌టీ సంస్థ నిర్వహిస్తోందన్నారు. అందులో 110మంది కార్మికులు పనిచేస్తూ 78గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తున్నారన్నారు. నాలుగు నెలల నుంచి వేతనాలు పెండింగ్‌లో ఉండడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. సంస్థ నిర్వాహకులతో మాట్లాడి వేతనలు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

'లక్ష్య సాధనకు కష్టపడి చదవాలి'

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: తాము అనుకున్న లక్ష్యం సాధించాలంటే కష్టపడి చదవాలని ప్రముఖ సైకాలజిస్టు కె.జైపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ధర్మాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగాసమాజంలో ఎలా మెలగాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బైకా ని బాలయాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'దళితులపై దాడులు సరికాదు'

పాలమూరు: రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బి.వెంకటస్వామి తెలిపారు. సోమవారం మాలలు ఢిల్లీకి తరలివెళ్లారు. ఆయన మాట్లాడుతూ దళిత, గిరిజన, మైనారిటీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద అద్దంకి దయాకర్ ఆధ్వర్యంలో ఆగస్టు 23వ తేదీన ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు.

'బాయిల్డ్ బియ్యాన్ని సీడబ్ల్యూసీ గోదాంల్లో ఉంచాలి'

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: ప్రభుత్వ సీడబ్ల్యూసీ గోదాంను ఖాళీగా ఉంచి ప్రైవేటు గోదాంలో బాయిల్డ్ బియ్యాన్ని నిల్వ చేయడం సరికాదని సెంట్రల్ వేర్‌హౌజింగ్ కార్పోరేషన్ హమాలీ యూనియన్ అధ్యక్షుడు ఎస్.కె.దావీద్ ఓ ప్రకటనలో అన్నారు. ప్రైవేట్ గోదాములను వినియోగించుకోవడం వల్ల సుమారు 200 మంది హమాలీలు, చాటకూలీలు, ఇతరత్ర సిబ్బందికి ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. 42టన్నుల సామర్థ్యం 25ఎకరాల విస్తీర్ణంలో గల సీడబ్ల్యూసీ గోదాంలను నిరుపయోగంగా ఉంచడం సరికాదన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు.

వావ్.. నాగభూషణ్

- 1906 నాటి నుంచి కరెన్సీ సేకరణ
- 20వేల పేజీల్లో ముఖ్యమైన వార్తల పేపర్ కటింగ్స్
- పలు పాఠశాల్లో ప్రదర్శనలు
- ప్రముఖుల చేత అభినందనలు



వివిధ దేశాల కరెన్సీ

మహబూబ్‌నగర్ టౌన్: పట్టణానికి చెందిన విద్యుత్ శాఖ రిటైర్డ్ ఉద్యోగి నాగభూషణ్‌ను చూస్తే ప్రతి ఒక్కరు వావ్ నాగభూషణం అని సంబోధించవచ్చు. ఎందుకంటే ఇతను 2007నుంచి ముఖ్యమైన వార్తలను, గవ్వలు, కరెన్సీ సేకరణను 'అభిరుచి'గా మలుచుకొని పలువురికి సుపరిచితుడయ్యాడు. ఇతను దాదాపు 20వేల పేజీల్లో యాత్రలకు సంబంధించి పేపర్ కటింగ్స్, వింత జంతువుల వివరాలు, అరుదైన వార్తలు, సూక్తులు, క్విజ్‌లు, దేశ నాయకుల పరిచయం, జనరల్ నాలెడ్జికి సంబంధించి వార్తలు సేకరించడంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన 1906 నాటి కరెన్సీని సేకరించారు. వివిధ సముద్ర ప్రాంతాల్లో లభించే గవ్వలను కూడ సేకరించారు. ఈయన సేకరించిన వాటి వివరాలు చూస్తే ప్రతి ఒక్కరికీ ఆశ్చర్యం కల్గకమానదు. దానితో నాగభూషణం అనే కంటే కరెన్సీ సేకరించే నాగభూషణం అంటేనే త్వరగా గుర్తుపడతారు. వార్తలు సేకరించడంపై తాను తయారు చేసిన 20వేల పేపర్స్‌కు సంబంధించిన బుక్కులను గిన్నిస్ రికార్డు ప్రతినిధులు, స్వర్ణలత, బి. నరేందర్‌కు కూడ చూపించినట్లు పేర్కొన్నారు. ఇతను సేకరించిన నాణేల్లో వివిధ దేశాలకు చెందిన, నిజాం, ఔరంగజేబు కాలం నాటి నాణేలు కూడ ఉన్నాయి.


ముత్యం తయారయ్యే గవ్వ


వివిధ రకాల గవ్వలు



ముఖ్య ఘటనలకు సంబంధించిన పేపర్ కటింగ్స్


నీళ్లలో తేలిన రాయి

- కలెక్టర్ గిరిజాశంకర్, శ్రీదేవి అభినందనలు

తాను సేకరించిన నాణేలకు అప్పటి కలెక్టర్లు గిరిజాశంకర్, శ్రీదేవి కూడా అభినందించి జ్ఞాపికలు అందజేశారని నాగభూషణం తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో కలెక్టర్లు ప్రోత్సహించడం ఆనందం కల్గించిందన్నారు.

- 28 సంవత్సరాలు విధులు నిర్వహించా

తనది నవాబ్‌పేట. ఉద్యోగ రీత్యా వికారాబాద్, తాండూర్, కల్వకుర్తి, మహబూబ్‌నగర్, ఆత్మకూర్ ప్రాంతాల్లో పని చేశా. కరెన్సీ సేకరించడం మొదటి నుంచి ఇంట్రెస్ట్. గవ్వలు, కరెన్సీ, ప్రముఖ వార్తలు సేకరించడం వల్ల పూర్వకాలం వివరాలు తెలుస్తాయి. విదేశీ కరెన్సీ వల్ల ఆయా దేశాల సంస్కృతి, ఆచారాలు తెలుస్తాయి. తాను వివిధ స్కూల్స్‌లో ప్రదర్శనలు ఇచ్చా. రాముడి కాలంలో వారధి కట్టిన రాయి నీటిపైతేలుతుందని అది కూడ నా వద్ద ఉంది. ఇలాంటివి చూడాలనే తపన పిల్లల్లో ఉంటుంది. ఆ తర్వాత వీటి సేకరణపై శ్రద్ధపెరుగుతుందన్నారు.



- నాగభూషణం, విశ్రాంత ఉద్యోగి

ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

- పీడీఎస్‌యూ డిమాండ్
- ఆర్టీసీ డిపో గేటు ముందు ధర్నా

మహబూబ్‌నగర్ టౌన్: ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఆర్టీసీ డిపో గేటు ముందు పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఉచిత బస్సుపాసులు అందజేయాలని, పెంచిన సేవా రుసుము రద్దు చేయాలని, ఉదయం, సాయంత్రం విద్యార్థులను తరలించేందుకు ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్ పాసుల వల్ల విద్యార్థులపై రూ. 60ల అదనపు భారం పడుతుందని, మ్యానివల్ విధానాన్ని కొనసాగించాలన్నారు. విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఇన్ చార్జి డీఎం రాజశేఖర్‌కు పీడీఎస్‌యూ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. పీడీఎస్‌యూ నాయకులు వెంకట్, కార్తీక్, ప్రవీణ్, కుమార్, శ్రీను, రమా, విద్యార్థులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ విద్యార్థులు

తపాలా సేవలకు ప్రత్యేక ఏర్పాట్లు

మహబూబ్‌నగర్ టౌన్: గ్రామీణ డాక్ సేవకులు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న నేపథ్యంలో తపాలా సేవలకు అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మహబూబ్‌నగర్ డివిజన్ తపాలా సూపరింటెండెంట్ శివశంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఖాతాదారులు, ప్రజలు తమ గుర్తింపు కార్డులను చూపించి వారి పేరున సబ్‌పోస్టాఫీసుకు వచ్చే రిజిస్టర్ పోస్టు, స్పీడ్ పోస్ట్ బట్వాడ పొందవచ్చు నన్నారు. అలాగే తపాలాశాఖలో ఎస్‌బి, ఆర్డీ, ఎస్ఎస్‌వైకు సంబంధించిన లావాదేవీలు ఆన్ లైన్ లో పొందవచ్చన్నారు. ఏ గ్రామాలలో ఉన్న ఖాతాదారులైన మీకు సమీపంలోని సబ్‌పోస్టాఫీసు, హెడ్ పోస్టాఫీసు ఖాతాల్లో సొమ్ము జమా చేయడం, తీసుకోవచ్చన్నారు.

24న ఉమ్మడి జిల్లాస్థాయి యోగా క్రీడాజట్ల ఎంపికలు

మహబూబ్‌నగర్ క్రీడలు: రాష్ట్ర యోగా అసోసియేషన్ సూచన మేరకు ఈ నెల 24న జిల్లా కేంద్రంలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా యోగా జట్ల ఎంపిక నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.రాములు, బాల్‌రాజ్ ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9441565282ను సంప్రదించాలని కోరారు.

జై బోలో మట్టి గణపయ్యకి జై..

- బంకమట్టితో వినాయకులను తయారు చేస్తున్న బాలభవన్ విద్యార్థులు


మట్టి విగ్రహాలతో బాలభవన్ విద్యార్థులు

మహబూబ్‌నగర్ టౌన్: మట్టి గణపయ్యలను ప్రతిష్ఠిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దామని బాలభవన్ విద్యార్థులు నినదిస్తున్నారు.జిల్లా కేంద్రంలోని బాలభవన్ లో కళాకారుడు రాజేష్‌కన్నా ఆధ్వర్యంలో బాలబాలికలు మట్టి గణపతులను తయారు చేయడంలో నిమగ్నమయ్యారు. గణపతి (వినాయకుడి) పర్వదినం ఈ నెల 25న ఉండడంతో వారం రోజుల నుంచి బాల కేంద్రా నికి వచ్చే బాలబాలికలు ప్రతిమలను తయారు చేస్తున్నారు. బాల కేంద్రం పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ వెంకటరామూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌జోషి సోమవారం బాలకేంద్రంలో బాలబాలికలు తయారు చేసిన మట్టి ప్రతిమలను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మట్టి వినాయకులను పూజించడం ఎంతో శ్రేష్ఠమన్నారు. ఈసందర్భంగా కళాకారుడు రాజేష్‌కన్నాను అభినందించారు.

ముగిసిన శ్రావణమాసం

- పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు
- దైవ దర్శనానికి బారులుతీరిన భక్తులు


బోయిన్ పల్లిలో నందికోల సేవ నిర్వహిస్తున్న భక్తులు

ధన్వాడ : శ్రాశణమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివసాయి మందిరంలో బీజేపీ నేత సుంకు ఉమేష్‌కుమార్ దంపతులు స్వామికి అభిషేకం చేశారు. అనంతరం పల్లకీ సేవ, నందికోల సేవ చేపట్టారు. వీరభద్రస్వామి ఆలయంలో పూజలు చేసి అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో వెంకట్‌రెడ్డి, వీరభద్రప్ప, గాజుల శివకుమార్, సత్యానారాయణగౌడ్, ఇందిరమ్మ, బస్వరాజ్, పటేల్ నర్సిములు, మల్లయ్య, ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద : మండల కేంద్రంతో పాటు శాసన్ పల్లిలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దామరగిద్ద రాంమందిర్‌లో సప్తభజన ముగిసిన సందర్భంగా భక్తులకు అన్నదానం చేపట్టారు. క్యాతన్ పల్లి వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు తీర్థప్రసాదం ఇచ్చారు.

కోయిలకొండ : మండలంలోని ఆచార్యపూర్‌లో గల వీరభ్రదస్వామి ఆలయంలో నెల రోజులుగా వెలిగిస్తున్న దీపాలను అమావాస్య సందర్భంగా శాంతి చేయించారు. అనంతరం స్వామి వారికి రుద్రాభిషేకం చేశారు. మండల వ్యాప్తంగా తరలివచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు ఇచ్చి అన్నదానం చేపట్టారు.


దామరగిద్ద రాంమందిర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా శ్రావణ మహాయజ్ఞం

నారాయణపేట టౌన్ : స్థానిక ఆర్యసమాజంలో గత నెల 23నుంచి నిరంతరంగా నిర్వహిస్తున్న శ్రావణి మహాయజ్ఞం పూర్ణాహుతితో ముగిసింది. ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ రీజినల్ కోఆర్డినేటర్ ఆత్మరాం ఏడ్కే పాల్గొని మాట్లాడారు. శ్రావణం పవిత్ర మాసమన్నారు. కార్యక్రమంలో ఆర్యసమాజ్ కోశాధికారి కృష్ణభగవాన్, కె.వీరన్న, నాగమ్మ, కె.జనార్దన్, వెంకట్రాంరెడ్డి, వీరుపాక్షప్ప, విశ్వనాథ్ కళ్యాణి, కడ్లెప్ప, ఆర్యసమాజం, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

- పేటలోని బహార్‌పేట నీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో జాంర్డ కులస్థుల ఆధ్వర్యంలో పల్లకీసేవ నిర్వహించారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, నారాయణమిట్టి, శేఖర్, రఘునాథ్, నీలకంఠం, నరేష్, శశికాంత్, మహేష్, వెంకట్రాములు పాల్గొన్నారు. అలాగే మడి ప్రాంతంలో ఎస్ఎస్‌కే సమాజం ఆధ్వర్యంలో పల్లకీసేవను నిర్వహించారు.
- అయ్యప్పస్వామి ఆలయంలో భక్తులకు వర లక్ష్మీరాజశేఖర్ దంపతులు అన్నదానం చేశారు. అంతకుముందు స్వామి వారికి పంచామృత అభిషేకం పుష్పాలంకరణ, మహా మంగళహారతి, నైవేద్యం, తీర్థప్రసాదం వితరణ చేపట్టారు. కార్యక్రమంలో మనోహర్‌ప్రసాద్‌గౌడ్, బాల్‌లింగం, అప్పీ, సిద్రామప్ప, శ్యాంసుందర్‌గౌడ్, గుత్తి రమేశ్, మిర్చీ వెంకటయ్య, వెంకట్రాములు, మల్లేష్, రాంరెడ్డి, దామోదర్ గౌడ్ పాల్గొన్నారు. బనదేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం చేపట్టారు.

బోయిన్‌పల్లిలో నందికోళ్ల సేవ..

నారాయణపేట రూరల్ : మండలంలోని బోయిన్‌పల్లిలో శివలింగానికి ప్రత్యేక పూజలు చేసి నందికోళ్ల సేవను నిర్వహించారు. అనంతరం అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో వెంకటయ్య, వెంకటగిరి, బాల్‌రాజ్, మల్లేష్, భగవంతు, హన్మంతు, వెంకటప్ప, గోపాల్, బోయ మొగులప్ప, గుడిసె చంద్రయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

- మండలంలోని ఎక్లాస్‌పూర్ బాలాజీ స్వామిని తహసీల్దార్ పార్థసారథి దర్శించుకున్నారు. తహసీల్దార్ వెంట అనంత్‌రెడ్డి, మాణిక్‌శాస్త్రి తదితరులున్నారు.

మరికల్ : మండలంలోని ఎక్లాస్‌పూర్ స్టేజీ వద్ద లక్ష్మీనర్సింహాస్వామి ఆవాలయ ఆవరణలో హోమం చేశారు.

- మరికల్‌లోని బ్రమరాంభిక మల్లికార్జున స్వామి, నగరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా జల్దిబిందెను ఊరేగించారు. స్వామికి అభిషేకం చేసి సాయంత్రం పల్లకీసేవ, నందికోల సేవ చేపట్టారు. కార్యక్రమంలో పూజారి నీలకంఠస్వామి, ఎంపీటీసీ వీరన్న, నాయకులు జగదీశ్వర్, సాయిరాజేష్, వీరేష్, నరేష్, నవీన్, శంకరప్ప పాల్గొన్నారు.



ఆర్టీసీ డిపో ముందు ధర్నా చేస్తున్న విద్యార్థులు

బస్సు సౌకర్యం కల్పించాలి

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ

నారాయణపేట టౌన్ : విద్యార్థుల సంఖ్యకనుగుణంగా బస్సు సౌకర్యం కల్పించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక ఆర్టీసీ డిపో ముందు సోమవారం ఆ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా చేశారు. ఈ సందర్బంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం బస్సు సౌకర్యం కల్పించడం లేదని ఆరోపించారు. చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని, విద్యార్థులు నాలుగైదు కి.మీ. వరకు కాలినడకన వెళ్లాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉన్నత చదువుల కోసం మక్తల్, ధన్వాడ, మద్దూర్, దామరగిద్ద, ఊట్కూర్ మండలాల నుంచి పేటకు విద్యార్థులు వస్తున్నారన్నారు. అనంతరం డీఎం బిక్షునాయక్‌కు వినతిపత్రమందించారు. కార్యక్రమంలో భాస్కర్, సాయికుమార్, అంజి, సుజాత, అలీ, నరేష్, గణేష్, శ్రీశైలం, కాశీనాథ్ ఉన్నారు.

'ప్రతి విద్యార్థికి ఎంఆర్ టీకా వేయించాలి'

ధన్వాడ : ప్రతి విద్యార్థికి ఎంఆర్ టీకా వేయించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ సౌభాగ్యలక్ష్మి సూచించారు. సోమవారం ఆమె మండల కేంద్రాన్ని సందర్శించి వివిధ ప్రైవేటు పాఠశాలల్లో ఎంఆర్ టీకాల పంపిణీని పర్యవేక్షించారు. ఆమె వెంట బాలాజీరావు, గౌతమి, అశోక్‌రాజ్, బాలమ్మ, కతలప్ప, కృష్ణవేణి, సుమిత్ర, అలివేలమ్మ తదితరులున్నారు.

నారాయణపేట రూరల్ : మండలంలోని అప్పిరెడ్డిపల్లి, అప్పక్‌పల్లి, సింగారం, జాజాపూర్, శేర్నపల్లి గ్రామాలతో పాటు ద్వారక పాఠశాలలోని విద్యార్థులకు కోటకొండ పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఎంఆర్ టీకాలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో శ్రీకాంత్‌రెడ్డి, గోవిందరాజు, కతలప్ప, గోవిందరావు, బుగ్గేష్ తదితరులు పాల్గొన్నారు.

కోయిలకొండ : స్థానిక ఉన్నత, ఉర్దూ మీడియం పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ నవాజ్‌రెడ్డి, ఎంఈఓ నిరంజన్ రెడ్డి, సర్పంచ్ మంజుల, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

నారాయణపేట టౌన్ : స్థానిక శ్రీసాయి పాఠశాల విద్యార్థులకు పీపీ యూనిట్ డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో ఎంఆర్ టీకాలు వేశారు. కార్యక్రమంలో డా.పి.నర్సింహారెడ్డి, సచిన్ మంగల్గి, నర్సింహారావు, ఆత్మరాం ఏడ్కే, సత్యనారాయణ ఉన్నారు.

వెంకటేశ్వర్‌రెడ్డికి ఘన నివాళి


నారాయణపేటలో చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్ఎల్‌డీసీ సిబ్బంది

ధన్వాడ : దివంగత చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి 50వ జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, టీఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం కోటపక్క వీధిలోని ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో చిట్టెం మాధవ్‌రెడ్డి, చిట్టెం రుక్కమ్మ, రహమాన్ ఖాన్, చంద్రయ్య, గురునాథ్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, బోయ బాల్‌రాజ్, పటేల్ నర్సిములు, అచ్చుబాబు, ఎండీ యూసూఫ్, లక్ష్మయ్యగౌడ్, సంద లక్ష్మయ్య, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : స్థానిక ఎస్ఎల్‌డీసీ, కృష్ణ డైట్ కళాశాల, కృష్ణ గోకులం పాఠశాలల్లో చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో రజితసింహారెడ్డి, సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి, సుదర్శన్ గౌడ్, ఉమాదేవి, విజయలక్ష్మి, దత్తూరావు, సత్యభాస్కర్ రెడ్డి, కృపాకర్‌రెడ్డి, రవికుమార్, జయపాల్‌రెడ్డి, హీర్యానాయక్, నారాయణగౌడ్, శ్రీనివాస్, కాళమ్మ, జానీ, సునీత, అనిత, శ్రీనివాస్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు. మార్కెట్ యార్డు, సీఎన్ ఆర్ బంగ్లా వద్దనున్న వెంకటేశ్వర్‌రెడ్డి విగ్రహాలకు ఎండీ గౌస్, శివారెడ్డి తదితరులు నివాళులర్పించారు.

'దళితుల భూమిని పీఎస్‌కు ఇవ్వొద్దు'

ధన్వాడ : మండల కేంద్రంలోని సర్వే నంబర్ 272లో దళితులకు ఇళ్ల కోసం ఇచ్చిన స్థలాన్ని పోలీస్ స్టేషన్ కు కేటాయించొద్దని అంబేద్కర్ యూత్ సభ్యులు సోమవారం సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్యకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బాలకృష్ణ, నర్సిములు, బాల్‌రాజ్, పద్మ పాల్గొన్నారు.

'పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి'

ధన్వాడ : పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక మండల పరిషత్ లో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు రాజేష్, జయసుధ, తిరుపతిరెడ్డి, శైలజ, రశ్మిత తదితరుల్లున్నారు.

జాతర ఆదాయం రూ.2,36,302

నారాయణపేట రూరల్ : మండలంలోని అభంగాపూర్ పంచాయతీ నెమళ్లపల్లి శివారులో వెలసిన కనకాద్రిస్వామి జాతర సందర్భంగా సోమవారం హుండీ లెక్కించగా రూ.2,36,302 ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ కుంటి సునందబాలప్ప తెలిపారు. కార్యక్రమంలో కవిత, వెంకటేశ్వరి, ప్రసాద్, నర్సమ్మ, శ్రేష్టకుమార్, తిమ్మారెడ్డి, రవికుమార్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె

దామరగిద్ద : తమ సమస్యలను పరిష్కరించాలని తపాలా ఉద్యోగులు స్థానిక పోస్టాఫీస్ ముందు చేపట్టిన సమ్మె సోమవారం ఆరో రోజుకు చేరింది. సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని తపాలా ఉద్యోగులు అన్నారు. కారక్రమంలో శేవ్యానాయక్, రాముసాయక్, నరేష్, మల్లికార్జున్, నర్సిములు తదితరులున్నారు.

రఘుప్రేమతీర్థుల ఆరాధనోత్సవాలు

నారాయణపేట రూరల్ : మండలంలోని కోటకొండ శివారులోని నర్సాచలంలో వెలసిన లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం రఘుప్రేమతీర్థుల ఆరాధనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమం ఇట్టిగి కృష్ణమూర్తాచారి, జనార్దన్‌రావు, సీతారామారావు, శ్రీపాద్, ప్రభంజన్, భీంసేన్, పద్మనాభారావు, శ్రీనివాస్ ఉన్నారు.

'మట్టి వినాయకులను ప్రతిష్ఠిద్దాం'

నారాయణపేట టౌన్ : మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠిద్దామని గణేష్ ఉత్సవ కమిటీ నగర అధ్యక్షుడు ప్రభాకర్‌వర్ధన్, కార్యదర్శి రఘురామయ్యగౌడ్, వీహెచ్ పీ అధ్యక్షుడు మేళగిరి కాంబ్లే, కార్యదర్శి శివకుమార్‌లు సోమవారం ఓ సంయుక్త ప్రకటనలో పిలుపునిచ్చారు.

ఎస్ఎల్‌డీసీలో ఇంద్రజాల ప్రదర్శన

నారాయణపేట టౌన్ : స్థానిక ఎస్ఎల్‌డీసీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఇంద్రజాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గంగారావు ఇంద్రజాల ప్రదర్శనలు విద్యార్థులను అలరించాయి. కార్యక్రమంలో రజితసింహారెడ్డి, హీర్యానాయక్, కాళమ్మ, సునీత, నారాయణగౌడ్, సుదర్శన్ గౌడ్, ఉమాదేవి, విజయలక్ష్మి, దత్తూరావు, సత్యభాస్కర్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, రవికుమార్, జయపాల్‌రెడ్డి ఉన్నారు.

'బ్యాంకింగ్ రంగాన్ని నిర్వీర్యం చేయొద్దు'

నారాయణపేట : బ్యాంకింగ్ రంగాన్ని నిర్వీర్యం చేయొద్దని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నేటి నుంచి బ్యాంకు ఉద్యోగులు చేపడుతున్న సమ్మెకు తాము మద్దతు ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాంమోహన్, శ్రీనివాసులు, వెంకటయ్య, రాములు ఉన్నారు.

కలెక్టర్‌కు ఏబీవీపీ నాయకుల వినతి

దామరగిద్ద : మండలంలోని నర్సాపూర్‌లో అసంపూర్తిగా ఉన్న అదపు గదులను త్వరగా పూర్తి చేయాలని సోమవారం ఏబీవీపీ నాయకులు జిల్లా కేంద్రంలో కలెక్టర్ రొనాల్డ్‌రోస్‌కు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో అంజనేయులు, హన్మంతు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ సోమిరెడ్డి ఆకస్మిక తనిఖీ

ధన్వాడ : మండలంలోని చర్లపల్లి యూపీఎస్‌ను సోమవారం మధ్యాహ్నం డీఈఓ సోమిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో పాఠాలు చదివించారు. తాను సందర్శించిన సమయంలో హెచ్ఎం విధులకు హాజరు కాకపోవడంతో మెమో ఇవ్వనున్నట్లు డీఈఓ తెలిపారు. ఈయన వెంట ఎంఈఓ సంగీత ఉన్నారు.

ప్రభుత్వ భూమి సర్వే

మరికల్ : వ్యవసాయ యూనివర్సిటీ నిర్మాణం కోసం మండల కేంద్రం శివారులోని సర్వే నంబర్ 449ని ప్రభుత్వ భూమిగా గుర్తించి సోమవారం రెవెన్యూ అధికారులు సర్వే చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ రవీందర్‌రెడ్డి, వీఆర్వో గోవర్దనాచారి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

'డబ్బాలను తొలగించాలి'

మరికల్ : స్థానిక పాత బస్టాండ్‌లోని డబ్బాలను తొలగించాలని సబ్‌కలెక్టర్ కృష్ణాదిత్య ఆదేశించారు. ఆ డబ్బాల యజమానులతో మరికల్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం సబ్‌కలెక్టర్ సమావేశమై మాట్లాడారు. డబ్బాలను తొలగిస్తే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామన్నారు. స్వచ్ఛందంగా తొలగించకుంటే మేమే తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ రవీందర్‌రెడ్డి ఉన్నారు.

చెంచులక్ష్మికి దిక్కెవరు ?

● శిథిలమవుతున్న మ్యూజియం ● రూ. 30లక్షలతో పునరుద్ధరణ
● రాష్ట్రంలో నాలుగు చోట్ల గిరిజన మ్యూజియాల ఏర్పాటు

అచ్చంపేట: నల్లమల అభయారణ్యంలో ఏర్పాటు చేసిన చెంచులక్ష్మి మ్యూజియం పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. అటవీ అందాలు, ప్రకృతి సోయగాలు, వన్య ప్రాణుల సం చారం, పక్షుల కిలకిలరావాలకు తోడు కృష్ణమ్మ గల గలలతో అనునిత్యం సవ్వడి చేస్తూ నల్లమల అభయారణ్యంలో మమేకమై ఎంతో మంది చెంచులు జీవనం కొనసాగిస్తు న్నారు. వారి జీవన శైలి, వారి వృత్తాంతం, వారి కళలు, సాంప్రదాయాలను అద్దం పట్టే విధంగా శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారి మన్ననూర్‌లో అటవీ ప్రాంతంలో చెంచులక్ష్మీ మ్యూజియాన్ని 2008లో రూ. 20లక్షలతో ఏర్పాటు చేశారు. ఈమ్యూజియంలో కొండ చరియలు, చెంచుల జీవన శైలికి అద్దం పట్టే విధంగా తేనె సేకరణ పద్ధతులు, చెంచుల సహజ కృత్యాలు, మారణాయుధాలు, వైద్యం కోసం ఎలా తరలించే విధానం తదితర అంశాలు కళ్ళకు అద్దం పట్టే విధంగా తయారుచేసి ఇక్కడ ఉంచారు. అనునిత్యం హైదరాబాద్-శ్రీశైలం వెళ్లే యాత్రికులు, పర్యాటకులు ఈ మ్యూజియంను సందర్శించి వారి జీవనశైలిని అర్థం చేసుకునే వారు.

శిథిలావస్థకు చేరిన మ్యూజియం

రూ.20లక్షలతో నిర్మించిన చెంచు మ్యూజియం ఆలనా పాలన లేకా శిథిలమైపోతుంది. ఒకప్పుడుపర్యాటకులతో కళకళలాడిన ఈమ్యూజియం నేడు అంధకారంలోకి నెట్టబడింది. చెంచుల జీవన విధానాన్ని అద్దంపట్టే విధంగా బొమ్మలు ఈమ్యూజియంలో ఏర్పాటు చేస్తే అవి ధ్వంసమయ్యాయి.

2008లో ఏర్పాటు అయిన మ్యూజియం

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని మన్ననూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన మ్యూజియం 2008లోనే రూ. 20 లక్షల వ్యయాంతో ఏర్పాటు చేశారు. ఈ మ్యూజియంలో నల్లమలలో జీవిస్తున్న చెంచుల జీవనవిధానానికి అద్దంపట్టే విధంగా ఆయా ఆకృతులలో బొమ్మలను తయారు చేయించి ఉంచారు. ఈ మ్యూజియంను సందర్శించాలంటే ఒక సందర్శకుని నుంచి రూ. 5 రుసుము తీసుకొని అనుమతించే వారు. కాలక్రమేనా ఈ మ్యూజియంలో బొమ్మలు ఒక్కొక్కటిగా ధ్వంసంమై పోయాయి.

నాలుగు చోట్ల గిరిజన మ్యూజియాలు

రాష్ట్రంలో నాలుగుచోట్ల గిరిజన మ్యూజియాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. అందులో నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూర్‌లో ఉన్న మ్యూజియం పునరుద్దరణతో పాటు మేడారం, రంజీగోండ్, నిర్మల్ మ్యూజియాలున్నాయి.


కళ తప్పిన మ్యూజియం

ప్రతి పాదనలు పంపాం

మన్ననూర్‌లో ఏర్పాటుచేసిన చెంచు లక్ష్మీ మ్యూజియం పునరుద్దరణ కోసం రూ. 30 లక్షలు అవసరం ఉంటుందని ప్రభుత్వానికి నివేదికలు అందించాం. ఏడాదిలోపు ఈనిధులు మంజూరౌతాయని ఆశిస్తున్నాం.

● సత్యనారాయణ, క్యూరేటర్, గిరిజన సంక్షేమ శాఖ




ధ్వంసమైన ఆకృతులు

నిధులు మంజూరు కాగానే పునరుద్ధరిస్తాం

2008లో నిర్మించిన చెంచు మ్యూజియం శిథిలావస్థకు చేరుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని మన్ననూర్ చెంచు లక్ష్మీ మ్యూజియంతో పాటు మరో మూడు ప్రాంతాలలో ఈ మ్యూజియాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్దం చేశాం. మన్ననూర్‌లో ఉన్న చెంచు మ్యూజియం నిర్వహణ కోసం ఎలాంటి నిధులు లేకపోవడంతో నిర్వహణ ఇబ్బందిగా మారింది. పర్యాటకుల నుంచి సేకరించిన టికెట్ రుసుము దాదాపు రూ. 70 వేలకు పైగా ఉన్నాయి. మ్యూజియం పునరుద్దరణ కోసం ఆనిధులను వెచ్చించాలని ఐటీడీఏ పీఓ దృష్టికి తీసుకెళ్ళాం.

● సత్యానంద్, డీఈ



● మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
● పూజలకు మట్టి గణనాథులే మంచిది
● మట్టి లంబోదరులను తయారు చేయడంలో మేము సైతం

తండ్రి బాటలో తనయుడు

స్థానిక కుమ్మరి వాడకు చెందిన తండ్రి శాంతప్పను స్ఫూర్తిగా తీసుకొని తనయుడైన శివ, చందులు గత పక్షం రోజులుగా శ్రమించి 12 ఫీట్ల ఎత్తుతో భారీ మట్టి వినాయకుడిని సర్వ సుందరంగా తయారు చేశారు. శివ ప్రస్తుతం మహబూబ్ నగర్ భవిత కళాశాలలో బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతు ఒడగా సమయం దొరికినప్పుడల్లా మట్టి పాత్రలను తయారు చేస్తూ వినాయక విగ్రహాలను తయారు చేస్తాడు. త న సోదరుడు చందు సహాయంతో భారీ వినాయక విగ్రహాన్ని తయారు చేశారు.

● శివ ,కుమ్మరివాడ, నారాయణపేట



మట్టి గణపయ్యా నీ వెంటే మేమయ్యా

మట్టి గణపయ్యల తయారీలో దిట్ట



నారాయణపేట కుమ్మరి వాడలో విభిన్న ఆకృతు లలో తయారు చేయడంలో దిట్టగా తిరుపతి పేరు ను తెచ్చుకున్నాడు. చిన్న వినాయకుల నుంచి ఆరు ఫీట్ల ఎత్తుగల మట్టి వినాయకులను విభిన్న ఆకృతులలో చేస్తున్నాడు. ఐదు రోజులకు ఒక మట్టి భారీ వినాయకుడు సిద్ధం అవుతుంది. అందరితో భళా అనిపించుకుంటున్నాడు.



నారాయణపేట: ఓ బొజ్జ గణపయ్య నీవెంట మేమయ్యా .. జై బోలో మట్టి విఘ్నేశ్వ ర మహారాజ్ కిజై .. మట్టి గణపయ్యలను ప్రతిష్ఠిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. అంటూ పలువురు ముందుకు వస్తున్నారు. పూజలకు మట్టి వినాయకులే శ్రేష్ఠమని చెబుతూ మట్టి విఘ్నాధిపతులను తయారు చేయడంలో మేము సైతమంటూ కుమ్మర్లు విభిన్న ఆకృతులతో మట్టి గణాధిపతులను సర్వ సుందరంగా తీర్చిదిద్ది సిద్ధం చేశారు. రసాయన రంగులతో తయారు చేసే ప్లాస్టరాఫ్ పారిస్ సిమెంట్ విగ్రహాలకు బదులు మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని పలు సామాజిక మాధ్యమాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రచారం చేస్తుండడంతో పాటు పర్యావరణ నిపుణులు సూచిస్తుండడంతో కొందరు మట్టి వినాయకులను ప్రతిష్ఠించేందుకు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే గణేష్ సంబరాల్లో ప్రత్యేకత చోటును సంపాదించు కున్న నారాయణపేటలో కొన్ని ఏళ్లుగా ఆర్యవైశ్య యువజన సంఘం, కుమ్మరివాడ, న్యూ జెండా కట్ట తదితర గ ణేష్ నిర్వహకులు వస్తు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపయ్యలను ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజించాలని ప్రతి ఒక్కరు సూచిస్తున్నారు.



మూడేళ్లుగా వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నాం

మూడేళ్లుగా వివిధ రకాలలో విభిన్న ఆకృతుల మట్టి వినాయకులను సిద్ధంచేసి విక్రయించాం. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుల విగ్రహాలకు ఏటేటా డిమాండ్ పెరుగుతూనే ఉంది.

● కృష్ణ, కుమ్మరివాడ, నారాయణపేట



గడువు 31

ఆలోగా విద్యార్థుల ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలి ● తద్వారా నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట
జిల్లాలో 1,850 పాఠశాలల్లో.. 2,25,942 మంది విద్యార్థులు ● ఇప్పటి వరకు 85.97 శాతం పూర్తి



మహబూబ్‌నగర విద్యావిభాగం: జిల్లాలోని 26 మండలాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, కేజీబీవీ, గురుకుల, ప్రైవేట్ పాఠశాలలు మొత్తం 1,850 ఉన్నాయి. వీటన్నింటిలో 2,55,942 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. చైల్డ్‌ఇన్ఫోకు వీరందరి ఆధార్ నంబరును అనుసంధానం చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. ఇప్పటి వరకు 2,26,066 మంది విద్యార్థుల ఆధార్‌ను అనుసంధానం చేశారు. అంటే 86.28 శాతం మాత్రమే పూర్తిచేశారు. అత్యధికంగా 95శాతం హన్వాడ, సీసీ కుంట, రాజాపూర్, నవాబ్‌పేట మండలాల్లో, మరో 11 మండలాల్లో 90శాతానికిపైగా పూర్తి చేశారు. ఏడు మండలాల్లో 80 నుంచి 90 శాతం అనుసంధానం చేశారు. మిగతా నాలుగు మండలాలు మహబూబ్‌నగర్ రూరల్, మహబూబ్‌నగర్‌అర్బన్ , మద్దూర్, క్రిష్ణ మండలాల్లో ఆధార్ నమోదు అనుకున్న స్థాయి లేదు. ఈ నెల 31 చివరి గడువు కాగా, ఆలోపు ఈ మండల్లో పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ప్రధానంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు దీనిపై దృష్టి పెట్టడం లేదు. ప్రభుత్వ కేజీబీవీ గురుకుల పాఠశాలల్లో కూడా ప్రధానోపాధ్యాయులు పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. ఆధార్ కార్డు లేదన్న సాకుతో కొందరు ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యను ఎక్కువగా తప్పుడు లెక్కలు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రక్రియ పూర్తయితే వీటన్నింటికీ అడ్డుకట్ట పడనుంది.

అలసత్వం వహిస్తే చర్యలు

విద్యార్థుల సంఖ్యను బట్టి ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తోంది. కొందరు హెచ్‌ఎంలు విద్యార్థుల సంఖ్యను హెచ్చు తగ్గులు చూపిస్తు ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు పంపుతున్నారు. ఆధార్ అను సంధానం పూర్తయితే నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసినట్లు అవుతుంది. ఈనెల 31 లోపుఅనుసంధానం పూర్తిచేయాలని ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ప్రైవేట్‌స్కూళ్ల యాజమాన్యలతో కలెక్టర్, డీఈఓ ఇటీవల నిర్వహించిన సమావేశంలో సూచించారు.

గడువులోపు పూర్తి చేయాలి

చైల్డ్ ఇన్ఫోకు విద్యార్థుల ఆధార్ అనుసంధానం ఈ నెల 31లోపు పూర్తి చేయాలని ఆదేశించాం. ఇటీవల సమావేశాన్ని నిర్వహించి, ప్రైవేట్ పాఠశాలల యాజమానాలు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశాం. గడువులోపు పూర్తి చేయకుంటే సంబంధిత ఎంఈఓలు, హెచ్‌ఎంలపై చర్యలు ఉంటాయి. ప్రతి మండలంలో వంద శాతం నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలి.

● సోమిరెడ్డి, డీఈవో, మహబూబ్‌నగర్

జూరాల.. పూడిలా

గద్వాల :జూరాల పూడిక రోజురోజుకు పెరిగిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి అత్యాధిక ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగానే ప్రాజెక్టులు సాగునీటి కాలువలను పునరుజ్జీవనం గావించేందుకు గాను ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ఆధునీకీకరణ పనులు చేపడుతోంది. ఆయా ప్రాజెక్టులు, కాలువల ద్వారా నిర్దేశించిన ఆయకట్టుకు సాగునీటిని అందించే లక్ష్యంగా నిధులు వెచ్చిస్తోంది. ఇప్పటికే పలు ప్రాజెక్టులు, పంట కాలువలు పునరుజ్జీవనానికి నోచుకున్నాయి. ఆ కోవలోకి ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును చేర్చుతే బాగుండును అన్న ఆశ రైతాంగంలో వ్యక్తం అవుతోంది. జూరాల ప్రాజెక్టును గత కొన్నేళ్ళుగా సిల్ట్ సమస్య వేదిస్తోంది. దీని వల్ల ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 11.85 టీఎంసీ నుంచి 9.6 టీఎంసీలకు పడిపోయింది. మరి కొంత కాలం ఇ లాగే సిల్ట్ సమస్యను వదిలివేస్తే అది అంతిమంగా ప్రాజెక్టు మనుగడనే ప్రశ్నార్థకం చేసే అవకాశాలు ఉంటాయని రైతాంగం అందోళన వ్యక్తం చేస్తోంది.

సమస్యల సుడిలో జూరాల

జూరాల ప్రాజెక్టు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలకు వరప్రదాయినీ... సాగు, తాగునీటిని అందించే ఏకైక ప్రాజెక్టు... ఇదీ ఇప్పుడు సమస్యల సుడిగుండంలో మునిగితేలుతోంది. ప్రాజెక్టులో వేలాది క్యూబిక్ మీటర్ల పూడిక పేరుకుపోయింది. దీని ప్రభావం కారణంగా ఏటా ప్రాజెక్టులో నీటి నిల్వ సామర్థ్యంపై పెద్ద ప్రబావమే చూపుతోంది. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించే దశలో భారీ వరదలు వచ్చినప్పుడు ప్రాజెక్టుల్లో సిల్ట్ పేరుకుపోకుండా ఉండేందుకు గాను స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటు చేస్తారు. జూరాల ప్రాజెక్టులో కూడా ఐదు స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటు చేశారు. అయితే రెగ్యులేటర్లు ఏర్పాటు చేయడం మర్చిపోయారు. వాస్తవంగా ఏ సాగునీటి ప్రాజెక్టులో నైనా స్కవర్ స్లూయిస్ రంధ్రాలకు ఏర్పాటు చేసే సమయంలో రెగ్యులేటర్లు కూడా ఏర్పాటు చేస్తారు. వరదల సమయంలో అవి పనిచేసే విధంగా చూస్తారు. జూరాల ప్రాజెకు నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటయితే చేశారు కానీ వాటికి రెగ్యులేటర్లు ఏర్పాటు చేయడాన్ని విస్మరించారు. ఆ తరువాత కాలంలో చాలా సమస్యలు వచ్చి చేరాయి. నదికి వరదలు వచ్చిన సమయంలో రెగ్యులేటర్లును తెరిచి ఉంచాలి. వరదలు తగ్గుముఖం పట్టినప్పుడు తిరిగి వాటిని మూసివేయాలి. ఇలా చేయడంతో ప్రాజెక్టు వచ్చే వరద జలాల ద్వారా వచ్చి చేరే సిల్ట్ ప్రాజెక్టులో పేరుకుపోకుండా స్కవర్ స్లూయిస్ రంధ్రాల ద్వారా దిగవకు వెళ్తుంది. జూరాల ప్రాజెక్టులో సిల్ట్ పేరుకుపోకుండా ఐదు స్కవర్ స్లూయిస్ రంధ్రాలు ఏర్పాటుచేశారు. ప్రాజెక్టు జాతికి అంకితం అయ్యాక కొన్నేళ్ల వరకు అవి పనిచేశాయి వాటికి రెగ్యులేటర్లు ఏర్పాటు చేయకపోవడంతో సమస్య ఎ దురైంది. వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత ప్రాజెక్టులో ఉన్న నీటి నిల్వలు ఈ స్కవర్ స్లూయిస్ ద్వారా దిగువకు వెలుతున్నాయని, దీంతో ప్రాజెక్టులో నీటి సామర్థ్యం తగ్గుతు వస్తోందని, ప్రాజెక్టు పరిధిలో ఉన్న ప్రజా ప్రతినిధులు వీటిని మూసి వేయాలని డిమాండ్ చేయడంతో స్పందించిన అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఈ స్కవర్ స్లూయిస్ రంధ్రాలను మూసివేయించింది. అప్పటి నుంచి భారీ వరదల సమయంలో ప్రాజెక్టులో ఏటా వందలాది క్యూబిక్ మీటర్ల సిల్ట్ పేరుకు పోతూ వస్తోంది. 2009లో వచ్చిన భారీ వరద వల్ల ప్రాజెక్టులో వేలాది క్యూబిక్ మీటర్ల సిల్ట్ పేరుకుపోయిందని ప్రాజెక్టు అధికారులు అభిప్రాయపడుతున్నారు. దీంతో ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం తగ్గుతూ వస్తోందని అభిప్రాయపడుతున్నారు. ప్రాజెక్టుకు ఉన్న స్కవర్ స్లూయిస్ మూసివేయడంతో ఏటా సిల్ట్ పేరుకుపోతుంది తప్పితే అది బయటకు వెళ్లే దారి కనిపించడం లేదు.





ఆయకట్టుపై ప్రభావం.. ?

జూరాల ప్రాజెక్టులో సిల్ట్ పేరుకుపోవడంతో భవిష్యత్‌లో స్థిరీకరించిన ఆయకట్టుకు సాగునీరుఅందే అవకాశాలు ఉండవనే అభిప్రాయాలు వ్యక్తంఅవుతున్నాయి. జూరాల ప్రాజెక్టుకు బచావత్ ట్రిబ్యునల్ 17టీఎంసీలు కేటాయించింది. ప్రాజెక్టును 11.85టీఎంసీలకు డిజైన్‌చేశారు. ప్రస్తుతం 9.6టీఎంసీలు మాత్రమే నిల్వ చేస్తున్నారు. సుమారు 2.25టీఎంసీలు తక్కువగా నిల్వ చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు కింద ఆరుతడి పంటలు వేసుకోవాలని మొదటి నుంచి రైతులకు చెబుతూ వస్తున్నారు. రైతులు మాత్రం మెట్ట పంటలు సాగుచేస్తున్నారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల కింద లక్షా 2వేల ఎకరాలకు సాగునీరందిస్తామని ఐఏబీ సమావేశంలో తీర్మానించారు. 2010లో జరిగిన ఐఏబీ సమావేశంలో లక్షా 7వేల 142 ఎకరాలు ప్రాజెక్టు కింద స్థిరికరించడం జరిగిందని అధికారులు సమావేశం ముందు ఉంచారు. ఈ ఏడేళ్లలో 5,142ఎకరాలకు సాగునీరు అందలేదని తెలుస్తోంది. దీనికి కారణం సిల్ట్ ప్రభావమేనని రైతాంగం అంటోంది. ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలో పలు ప్రాజెక్టులకు పునరుజ్జీవం పేరుతో ఆధునీకీరించి నట్లే వచ్చే వేసవిలోనైనా జూరాల ప్రాజెక్టును పునరుజ్జీవంలో భాగంగా సిల్ట్ తొలగించే పనులు చేపట్టాని కోరుతున్నారు.

ప్రభుత్వం వదులుకుంది..

ప్రాజెక్టులో పేరుకుపోయిన పూడికను తొలగించడానికి రెండేళ్ల క్రితం వచ్చిన అవకాశాన్ని ప్రభుత్వం వదులుకుంది. సిల్ట్ తొలగించే పనిని ఈ ప్రభుత్వం చేస్తుందన్న నమ్మకం కూడా లేదు. వేసవిలో నైనా వాటిని తొలగించే ప్రతిపాదనలు తయారు చేస్తారో లేదో వేచి చూడాలి. ఉత్తర తెలంగాణలో పలు ప్రాజెక్టులకు పునరుజ్జీవం పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టు కాలువల ఎత్తు పెంపుకోసం తయారు చేసిన ప్రతిపాదనలను ఆజాబితాలో చేర్చాలి.

● డీకే అరుణ, ఎమ్మెల్యే గద్వాల

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fabulous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.

లింగం : ఏమన్నాడేంటి?

సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.

లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికీ ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్ ' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్ లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్ లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానూభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.

అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్కువఎ ▶ ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....


రంగులు వేయండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in….
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

1) 2	6) 1	11) 1	16) 5	22) 1	28) 3
2) 1	7) 3	12) 4	17) 1	23) 3	29) 1
3) 5	8) 5	13) 3	18) 1	24) 1	30) 2
4) 3	9) 2	14) 1	19) 1	25) 4	31) 2
5) 1	10) 1	15) 1	20) 2	26) 5	32) 5
			21) 2	27) 2	33) 4

ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

● కంటెంట్ ఆడిటర్
ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ ఐ/ పిటిఐ/ యుఎన్ ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

● సీనియర్ మానిటర్
ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

● మానిటర్
ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్ / ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం -------
ఎ) సదిశ రాశి బి) అదిశ రాశి
సి) ఎ, బి డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3 బి) 9 సి) 1/9 డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు డి) అర్ధ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్స్టంటన్ సి) వెండి డి) టంగ్స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36×10^{5} J బి) 36×10^{5} ev
సి) 36×10^{6} J డి) 36×10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9 బి) 11, 7 సి) 6, 12 డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C బి) 0.3C సి) 33C డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్ బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ బి) g కంటే తక్కువ
సి) g కి సమానం డి) పైవేవీ కావు

15. పాస్పర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T బి) 10^{3} T సి) 10^{2} T డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది బి) స్థిరం
సి) శూన్యం డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు డి) ఓం మీటరు



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ


21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0 H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) మారుతుంది.

23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV బి) QC / 2 సి) QV/2 డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω బి) 100Ω సి) 150Ω డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^{2} Ω బి) 10^{4} Ω సి) 10^{5} Ω డి) 10^{6} Ω

30. ఒక అర్ధ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది బి) తగ్గుతుంది
సి) మారదు డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω బి) 1/3 Ω సి) 2/3 Ω డి) 1Ω

32. శక్మాంతరాన్ని -------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్ బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్ డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త---------
ఎ) ఆంపియర్ బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్ డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్ బి) BCD సి) మోర్స్ డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్ బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్ డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్ బి) మో/ మీటర్
సి) ఓం మీటర్ డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం బి) టంగ్స్టన్
సి) మాంగనీస్ డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^{2} R/t$
సి) $w = i^{2}Rt$ డి) $w = i^{2}t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^{2}/R$
సి) $p = i^{2}R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v బి) 130v సి) 240v డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్ బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది బి) మారదు సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన -------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్ లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్ / ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్ డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్ డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్ డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్ లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్ ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్**‌నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org

ప్రేమికుడే సైనికుడయితే
జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 2వ వారం



సంధ్య
35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10

PVR CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR FROUM MALL 11.05,4.20,7.30,10.45

INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15

INOX M.P. Mall కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ ఎ/సి మియాపూర్ 11.15,6.15 PM

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM

షా ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ASIAN MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.50,4.30,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.50,4.30,7.30

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA కాప్రా - 10.50,4.25,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

MIRAJ CINEMAS ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

MULTIPLEX BVK L.B.NAGAR 11.00,2.00,10.20

ASIAN CINEMAS హన్మకొండ - 10.40,4.30,10.25

GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

SR CINEMAS WARANGAL - వరంగల్ 12.10,3.15,6.25,9.40

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00


కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎంఎ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAKSHMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నాపూర్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
Cinemas లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
గెలాక్సి 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
శివశక్తి 70 ఎంఎం ఎ/సి - కాప్రా
ఆరాదన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అలియాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో

కలెక్టరేట్ తరలింపు ప్రక్రియను

విరమించుకోవాలి

- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల ఉద్ఘాటన



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకుడు ఎన్ పీ వెంకటేష్

పాలమూరు : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయాన్ని తరలించరాదని, ఇప్పుడున్నచోటనే నిర్మించాలని రౌండ్‌టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. గతంలో మహబూబ్‌నగర్ జిల్లా 64మండలాలతో రాష్ట్రంలోనే పెద్ద జిల్లాగా ఉండేది. జిల్లా ప్రజలకు రవాణా, ఇతరత్రా అవసరాలరీత్యా సౌకర్యంగా ఉండేది. పూర్వజిల్లాను విభజించారు.. నేడు కేవలం 26మండలాలతో ఉన్న జిల్లాకు కలెక్టరేట్ సులువుగా సరిపోతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే దివంగత సీఎం వైఎస్ఆర్ హయాంలోనే నూతన కలెక్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారన్నారు. అధికారపార్టీకి చెందిన వారు రియల్ ఎస్టేట్ వ్యాపారం అభివృద్ధికోసం ప్రజాధనం రూ.300కోట్లు ఖర్చుచేస్తూ కలెక్టరేట్‌ను తరలించటం భావ్యం కాదని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్ ఆవరణలోని అన్ని కార్యాలయాలు కలుపుకుని 20ఎకరాల వరకు ఉంటుందన్నారు. ప్రజాధనాన్ని వృథా చేయకుండా అందులోనే కలెక్టరేట్‌ను నిర్మించాలని తీర్మానించారు. రౌండ్‌టేబుల్ సమావేశంలో ఎన్ .పీ వెంకటేష్(టీడీపీ), ఎ.రాములు(సీపీఎం), వినోద్‌కుమార్(కాంగ్రెస్), బాలకిషన్ (సీపీఐ), వెంకటేష్ (న్యూ డెమోక్రసీ), హనీఫ్(ఎంఆర్‌యూఎఫ్), నూరుల్‌హసన్ (ఈద్గాచైర్మన్) తిరుమలయ్య(టీ-మాస్), రమేశ్ (డీవైఎఫ్ఐ), ఆదివిష్ణు (కేవీపీఎస్), వి.గాలెన్న (బీసీడబ్ల్యూ), జి.రాములు(బీసీడబ్ల్యూ), సమద్‌ఖాన్ , ఎన్ .కురుమూర్తి (సీఐటీయూ), చంద్రకాంత్ , రాజు (ఎస్ఎఫ్ఐ) తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి వెల్లువెత్తిన ఫిర్యాదులు

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని, ఫామ్-1 సర్టిఫికెట్ ఇచ్చి పాసుపుస్తకాలు ఇవ్వలేదని, ఎస్సీ కార్పొరేషన్ కింద మూడెకరాల భూమిని చూపించి తిరిగి పట్టాదారే కాస్తు చేసుకుంటున్నారని, ఉపాధి చూపించాలని వికలాంగులు, విడోలు, వృద్ధాప్య పింఛన్లు తదితర వ్యక్తిగత సమస్యలను ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్‌తో పాటు, జాయిం ట్ కలెక్టర్ కె.శివకుమార్‌నాయుడు, ఇన్ చార్జి డీఆర్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ కొమరయ్య, మెప్మా పీడీ గోపాల్‌నాయక్‌లు ఫిర్యాదిదారుల నుంచి 123 ఫిర్యాదులను స్వీకరించారు.

ప్రజల ఆకాంక్షను పరిగణనలోకి తీసుకోండి..

విశాలమైన 15 ఎకరాల్లో ప్రస్తుతమున్న కలెక్టర్ కార్యాలయాన్ని 7 కి.మీ దూరంలో ఉన్న పాలకొండకు మార్చడం సరైంది కాదని అఖిలపక్ష పార్టీల నాయకులు టీడీపీ, కాంగ్రెస్ సీపీఎం, ఎంఐఎం, ఆమ్ ఆద్మీ నాయకులు ఎన్ పీ.వెంకటేష్, ఒబేదుల్లాకొత్వాల్, నల్లవెల్లి కురుమూర్తితో పాటు, వంద మంది ప్రజావాణి లో కోరారు. ఉన్న కలెక్టరేట్‌కు బస్టాండ్, రైల్వేస్టేషన్ తదితర సౌకర్యాలన్ని ప్రజలకు అందుబాటులో ఉన్నా యని, ఈ ఆవరణలోనే నూతన భవనాన్ని నిర్మించా లన్నారు. కలెక్టరేట్ మారిస్తే వ్యాపారులు రోడ్డున పడతారన్నారు. రాజకీయాలకు తావివ్వకుండా ప్రజల ఆకాంక్షను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

న్యూటౌన్ లో మంచినీటిని,
తీర్థ ప్రసాదాల వితరణకు అనుమతివ్వండి..

వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా ఆరోజు మహబూబ్‌నగర్ న్యూటౌన్ లో భక్తులకు మంచినీటిని, తీర్థప్రసాదాల వితరణకు గాను వేదిక కోసం అను మతి ఇవ్వాలని 14వ వార్డు కౌన్సిలర్ ఎస్.పాండు రంగారెడ్డి (మున్సిపల్ ఫ్లోర్‌లీడర్), పీ.రాజేందర్ రెడ్డి(బీకే రెడ్డికాలనీ), జి.రాకేష్ (ఎస్‌ఎస్ గుట్ట), జి.నరేందర్(నలంద ఆటోస్టాండ్), మెట్టుకాడి ప్రభా కర్(మర్లు), కొప్పులనాగరాజు(పద్మావతికాలనీ), గౌతమ్‌గౌడ్ (మెట్టుగడ్డ), సురేష్(లంబడితండా)తో పాటు, 20 మంది ప్రజావాణిలో వినతిని సమర్పించారు. నిమజ్జన వేదికను క్లాకటవర్‌లో ఏర్పాటుచేయడం ఆనవాయితే కానీ విలీన గ్రామాల నుంచి తరలివచ్చే వినాయకులు నేరుగా బీచుపల్లికి తరలిస్తున్న కారణంగా వారికి తాగునీరు, తీర్థ ప్రసాదాలను న్యూటౌన్ వేదిక నుంచి అందిస్తామన్నారు.

మాకు చూపించిన భూమిని ఇప్పించండి..

ఎస్సీ కార్పొరేషన్ కింద మూడెకరాల చొప్పున 13 మందికి 39 ఎకరాల సాగు భూమిని చూపించారు. దాన్ని సాగు చేసుకునేందుకు అన్ని విధాలుగా అదును చేసుకున్నాము. తీరా విత్తనాలు వేసుకుందామని పొలంలోకి వెళితే పట్టాదారు రానివ్వకుండా తానే సాగు చేసుకుంటున్నాడని అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన బుడగ జంగం కొండయ్యతో పాటు, 15 మంది షెడ్యూల్డ్ కులాల ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. మాకు చూపించిన భూమి మాకు ఇప్పించాలని కోరారు.

ఉపాధి కూలి డబ్బులను సీఎస్‌పీ డ్రా చేసింది..

ఉపాధి కూలి డబ్బులు సీఎస్‌పీ నం.30113797 హేమలత పేరున ఏపీజీవీబీ గుండుమాల్ బ్రాంచిలో రూ.7వేలు జమ అయ్యాయి. అట్టి రూపాయలను సీఎస్‌పీ డ్రా చేసిందని మద్దూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన హేమలత భర్త నర్సింహ్మారెడ్డి ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. ఇదేమిటని సీఎస్‌పీని ప్రశ్నిస్తే ఆ డబ్బులు మీవికావు. వేరే మరొకరి డబ్బులు మీ అకౌంటులో పడినందుకు వాటిని డ్రా చేసి వారికి ఇచ్చానని తప్పుడు మాటలు చెప్పుతున్నారని తెలిపారు. ఈ విషయంపై బ్యాంకు మేనేజర్ స్పందించడం లేదని తెలిపారు.

మున్సిపల్ ఆఫీస్ ఆవరణలోకి మార్చాలి..

వినాయక చవితి సందర్భంగా ఈనెల 24, 25 తేదీల్లో గడియారం చౌరస్తాలో గల పూల, పండ్ల దు కాణాలను మున్సిపల్ కార్యాలయం ఆవరణలోకి అనుమతించాలని పట్టణంలోని పద్మావతికాలనీకి చెందిన కె.నాగరాజు ప్రజావాణిలో కోరారు. దీంతో ట్రాఫిక్ ఇబ్బందులు తొలుగుతాయన్నారు.

ఈద్గా ఏర్పాటుకు అనుమతులు లేవు..

మద్దూర్ మండలం నిడ్జింత గ్రామంలో లక్ష్మమ్మ గుట్ట ఉంది. ఆ గుట్టలో ముస్లింలు ఎలాంటి అనుమతులు లేకుండానే ఈద్గాను ఏర్పాటు చేసుకుంటున్నారని ఆ గ్రామానికి చెందిన బసిరెడ్డి, భగవంతు, బస్వరాజు, వెంకట్‌రాములు, తిమ్మప్ప (మాజీ ఎంపీటీసీ)తో పాటు, 20 మంది ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఇదివరకే ఎమ్మార్వో ఆఫీసులో, ప్రజావాణిలో



ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

ఫిర్యాదు చేసినప్పటికి ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ విషయంపై చర్యలు తీసుకోకపోతే మత ఘర్షణ లు పుట్టుకొస్తాయని తెలిపారు.

చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురైంది..

రాజాపూర్ మండలం ఆగ్రహారం పొట్లపల్లిలో గల ఊరచెరువు శిఖం భూమిని ఆక్రమించుకొని ఇళ్ల ప్లాట్లు చేసి అమ్ముతున్నారని ఆ గ్రామానికి చెందిన చెన్నయ్య, నర్సయ్య, బాలయ్య, సాయిలు, లక్ష్మయ్య, కిష్టయ్యలతో పాటు, 34 మంది ప్రజావాణిలో కలె క్టర్‌కు ఫిర్యాదు చేశారు.

న్యాయం చేయండి..

మహబూబ్‌నగర్ మండలం పాలకొండ శివారు లోని సర్వే నెంబర్ 278, 279లో ఏర్పాటుచేసిన ప్లాట్లకు గ్రామ పంచాయతీ అనుమతి ఇచ్చింది. ఇట్టి ప్లాట్లను పాలకొండ గ్రామానికి చెందిన బ్రహ్మయ్యతో 1999లో కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాం. కానీ అట్టి భూములు ప్రభుత్వానివని వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని, అందుకు తగు న్యాయం చేయాలని ప్లాట్లు కొన్న అభ్యర్థులు 15 మంది ప్రజావాణిలో కోరారు.

టాయిలెట్ల నిర్మాణంలో అక్రమాలు..

పట్టణంలోని వార్డు నెంబర్27లో నిర్మిస్తున్న టాయిలెట్ల నిర్మాణంలో సిమెంట్ రింగులు లేకుండానే గొయ్యి తోడి కుండి కూర్చోపెడుతున్నారని వీటిపై తగు చర్యలు తీసుకొని అక్రమార్జనకు పాల్పడుతున్న సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని అంజుమన్ తజ్‌హీజ్ తక్ఫిన్ కమిటీ అధ్యక్షుడు షేక్‌దవలత్ తో పాటు, ఐదుగురు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ రొనాల్డ్‌రోస్

అన్ని డిపార్ట్‌మెంట్లలో ఈ-ఆఫీస్ అమలు

● కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: ఈ-ఆఫీస్ ప్రాజెక్టును మొదట కలెక్టరేట్ డీపీఓ, సీపీఓ కార్యాలయాలలో విజయవంతంగా అమలు చేశామని, ఇక మీదట అన్ని డిపార్ట్‌మెంట్లలో సబ్ కలెక్టరేట్ నారాయణపేట, ఆర్డీఓ మహబూబ్‌నగర్ డీఆర్‌డీఓ, హెల్త్, అగ్రికల్చర్, సెరికల్చర్, సివిల్‌సప్లై తదితర డిపార్ట్‌మెంట్లలో కూడా ఈ-ఆఫీస్ ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎన్ ఐసీ విభాగంలో ఈ-ఆఫీస్ ప్రాజెక్టు న్యూఢిల్లీ మేనేజర్ నవదీప్, మేఘరాణిలు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడుతూ ఈ-ఆఫీస్ ప్రాజెక్టు అమలును విజయవంతం చేస్తున్నామన్నారు. అయితే, ఈ-ఆఫీస్ అమలులో భాగంగా చెక్కును డ్రా చేసేందుకు తిరిగి రికార్డులన్ని మ్యాన్ వల్‌గా రాయాల్సి వస్తుందని ఈ-ఆఫీస్ ప్రాజెక్టు మేనేజర్ (న్యూఢిల్లీ) నవదీప్ దృష్టికి తీసుకుపోయారు. ఈ-ఆఫీస్ చెక్కులపై డిజిటల్ సంతకం చేసే విధంగా ఒక సర్వీసును కల్పించాలని కోరారు. స్పందించిన న్యూఢిల్లీ ప్రాజెక్టు మేనేజర్ మాట్లాడుతూ ఎన్ ఐసీ త్వరలో ఆ సేవలను కూడా అందుబాటులోకి తీసుకురానున్నదని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఈ-ఆఫీసు అమలులో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాన్ని అడిగి తెలుసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్ ఐసీ నుంచి టెక్నికల్ డైరెక్టర్ డా.వై.ఎస్ మూర్తి ప్రాజెక్ట్ మేనేజర్ రుషిల్, మహబూబ్‌నగర్ ఎన్ ఐసీ డీఐఓ సత్యనారాయణమూర్తి, ఏడీఐఓ రవిబండ, ఏఓ ప్రేమ్‌రాజ్, ఈఎండీ మేనేజర్ వాసు, ఈడీఎం మాదారి కిషోర్, అసిస్టెంట్ టెక్నికల్ నరేష్, కిషోర్‌లు పాల్గొన్నారు.



ఉప రాష్ట్రపతికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

ఉప రాష్ట్రపతికి ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అభినందనలు

రాజేంద్రనగర్: భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు ఎమ్మెల్యే వి.శ్రీనివాస్ గౌడ్ పుష్పగుచ్ఛం అందించి, అభినందనలు తెలిపారు. ఉప రాష్ట్రపతిగా ఎంపికైన ఆయన తొలిసారిగా హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా రాజ్‌భవన్ లో పౌరసన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుష్పగుచ్ఛం అందించి, ఉప రాష్ట్రపతిగా ఎన్నికైనందుకు అభినందనలు తెలిపారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

● జేసీ శివకుమార్‌నాయుడు

కోస్గి రూరల్: ఇసుక రవాణాలో అక్రమాలను అరికట్టడానికి ప్రభుత్వం పాలమూరు శాండ్ వెబ్‌సైట్ ద్వారా ఇసుక రవాణాను కొనసాగిస్తోందని జేసీ శివకుమార్‌నాయుడు అన్నారు. సోమవారం ఆయన మండలంలోని బిజ్జారం గ్రామంలో ఇసుక రీచ్ (వాగు)ను పరిశీలించారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం బిజ్జారం వాగు బిజ్జరం, కడంపల్లి గ్రామాల మధ్యలో ఉందని, ఈ రెండు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆయన ట్రాక్టరు యజమానులతో మాట్లాడారు. జేసీ వెంట తహసీల్దార్ బాలచందర్‌రావు, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ గురురాజారావు, వీఆర్వో వెంకటయ్య, సర్పంచులు కళావతి, మాణిక్యమ్మ, రైతులు ఉన్నారు.



బిజ్జారం వాగును పరిశీలిస్తున్న జేసీ శివకుమార్ నాయుడు